

కొనసాగుతున్న సాగర్ నీటి విడుదల

నిజాంసాగర్, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): నిజాంసాగర్ ప్రాజెక్టు నుంచి మంజీరా ఎగువ నుంచి వరద నీరు వచ్చి చేరుతునే ఉంది. 3200 క్యూసెక్కుల వరద నీరు రావడంతో వీఆర్ నెంబర్ 5లోని ఒక గేటు ఎత్తి 4300 క్యూసెక్కుల నీటిని మంజీరా దిగువకు వదిలివేస్తూనే ఉన్నారు. నిజాంసాగర్‌లో పూర్తి నీటి సామర్థ్యాన్ని నిలువ చేస్తూ ఎగువ నుంచి వచ్చే నీరు నేరుగా వరద గేట్లు ఎత్తి వదిలి వేస్తున్నట్లు ఏఈ శివప్రసాద్ తెలిపారు. ప్రస్తుతం నిజాంసాగర్ ప్రాజెక్టులో 17.802 టీఎంసీలకు 17.733 టీఎంసీల నీరు ఉందని ఆయన తెలిపారు.

విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన ఇద్దరు హాస్టల్ సిబ్బందికి మెమోల జారీ

నాగిరెడ్డిపేట, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని ఎస్సీ బాలుర హాస్టల్‌లో బుధవారం రాత్రి విధుల నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన ఇద్దరూ హాస్టల్ సిబ్బందికి మెమోలు జారీ చేస్తున్నట్లు జిల్లా అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ అధికారి వెంకటేష్ తెలిపారు. గురువారం ఆయన జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి రజిత ఆదేశాల మేరకు హాస్టల్‌లో విచారణ జరిపారు. దసరా సెలవుల అనంతరం బుధవారం హాస్టల్‌కు చెందిన 103 మంది విద్యార్థులకు గాను కేవలం ఇద్దరు విద్యార్థులు మాత్రమే హాస్టల్‌కు రాగా, ఇద్దరు విద్యార్థులకు సాయంత్రం హాస్టల్ సిబ్బంది భోజనం పెట్టి ఇంటికి వెళ్లారు. రాత్రి అవుతున్నా హాస్టల్ సిబ్బంది ఎవరూ హాస్టల్‌లో లేకపోవడంతో విద్యార్థులు భయాందోళనకు గురి కావడంతో స్థానికులు విషయాన్ని తెలుసుకుని విద్యార్థుల తల్లిదండ్రులకు సమాచారం అందించడంతో కుటుంబ సభ్యులు వచ్చి విద్యార్థులను ఇంటికి తీసుకెళ్లారు.



నాగిరెడ్డిపేట హాస్టల్‌లో విచారణ జరుపుతున్న ఏఎస్‌డబ్ల్యూ అధికారి వెంకటేష్

ఈ విషయం తెలుసుకున్న జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి రజిత ఆదేశాల మేరకు ఏఎస్‌డబ్ల్యూ అధికారి వెంకటేష్ గురువారం హాస్టల్‌ను సందర్శించి జరిగిన సంఘటనపై విచారణ జరిపారు. విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించిన హాస్టల్ వార్డెన్ రాములు, నైట్ వాచ్‌మెన్ అన్వర్‌లకు మెమోలు జారీ చేస్తున్నట్లు ఏఎస్‌డబ్ల్యూ అధికారి వెంకటేష్ విలేకరలకు తెలిపారు. నివేదికను ఉన్నతాధికారులకు పంపిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇక ముందు ఇలాంటి సంఘటనలు హాస్టల్‌లో పునరావృత్తం కాకుండా చూడాలని ఆయన హాస్టల్ వార్డెన్ రాములును ఆదేశించారు. హాస్టల్‌లో 103 మంది విద్యార్థులకు గాను గురువారం మధ్యాహ్నం వరకు 25మంది విద్యార్థులు హాస్టల్‌కు వచ్చినట్లు హాస్టల్ వార్డెన్ రాములు తెలిపారు.



అన్నదాతను భయపెడుతున్న..
అకాల వర్షాలు!



కొనుగోలు కేంద్రాల్లో ఆరబోసిన ధాన్యం కుప్పలు

- అకాల వర్షాలకు తడుస్తున్న ధాన్యం
- పూర్తిస్థాయిలో తెరుచుకోని కొనుగోలు కేంద్రాలు
- ప్రారంభమైన కేంద్రాల్లో కొనుగోలు కాని పరిస్థితి
- కేంద్రాల్లో కుప్పలు తెప్పలుగా ధాన్యం రాశులు
- ఎక్కడ అకాల వర్షాలు కురుస్తాయోనని ఆగమవుతున్న అన్నదాత
- చేతికి వచ్చిన పంట ఎమవుతుందోనని రైతుల్లో ఆందోళన
- జిల్లావ్యాప్తంగా 30కిపైగా కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

కామారెడ్డి, అక్టోబరు 17(ఆంధ్రజ్యోతి): జిల్లా అన్నదాతలను అకాల వర్షాలు భయపెడుతున్నాయి. ఆకాశమంతా కారుమబ్బులు కమ్మేయడంతో రైతులు ఆగమాగం అవుతున్నారు. కేంద్రాల్లోని వరి ధాన్యం పంట పొలాల్లోని వరిని కాపాడుకునేందుకు రైతులు నానా తంటాలు పడుతున్నారు. మరో వైపు జిల్లాలో ధాన్యం కొనుగోళ్లు పూర్తిస్థాయిలో తెర్చుకున్నా కేంద్రాల్లో కొనుగోళ్లు మాత్రం మొదలుకావడం లేదు. ఇప్పుడిప్పుడే రైతులు భారీగా ధాన్యాన్ని కేంద్రాలకు తరలిస్తున్నారు. కేంద్రాల వద్ద పూర్తిస్థాయిలో ధాన్యం కొనుగోలు జరగకపోవడంతో అకాల వర్షాలు కురిస్తే ఎక్కడ తడిసిపోతాయోనని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కేంద్రాల వద్ద ఉన్న ధాన్యాన్ని వెంటవెంటనే కొనుగోలు చేసి తరలించాలంటూ రైతులు డిమాండ్ చేస్తున్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 30 కేంద్రాల్లో 1000 మెట్రిక్ టన్నుల వరకు ధాన్యం కొనుగోలు చేసినట్లు సంబంధిత శాఖ అధికారులు చెబుతున్నారు.

పొంచి ఉన్న తుపాన్ ప్రభావం

ప్రతీ వానాకాలం సీజన్‌లో కోతలు, కొనుగోళ్ల సమయంలో అకాల, వడగండ్ల వర్షం కురువడం సాధారణమే. సరిగా కోతల సమయంలోనే కురుస్తుండడంతో ప్రతీఏటా రైతుల ధాన్యం తడిసిపోతుండడంతో తీవ్రంగా నష్టపోతున్నారు. ఇటీవల వాతావరణంలో చోటు చేసుకుంటున్న మార్పులు ఆకాశాన్ని కారుమబ్బులు కమ్మేస్తుండడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. జిల్లాలో అక్కడక్కడ అకాల వర్షాలు కురిస్తే కేంద్రాలు, పంట పొలాల్లోని ధాన్యం ఎక్కడ తడిసిపోతుందోనని రైతులు ఆగమవుతున్నారు. మరోవైపు తుపాన్ ప్రభావంతో రాష్ట్రంలో పలు చోట్ల వర్షాలు కురుస్తున్నాయి. తుపాన్ ప్రభావం జిల్లాపై కూడా ఉంటుందని వాతావరణ శాఖధికారులు పేర్కొంటున్నారు. దీంతో అకాల వర్షాలకు ధాన్యం తడవకుండా రైతులు పంటను కాపాడుకునేందుకు నానా తంటాలు పడాల్సిన పరిస్థితి ఎదురవుతోంది.

జిల్లాలో పలుచోట్ల అకాల వర్షాలు

జిల్లాలోని కొనుగోలు కేంద్రాలకు ఇప్పుడిప్పుడే దండిగా ధాన్యం వస్తోంది. మరికొన్ని చోట్ల వేలాది ఎకరాల్లో వరి కోతలకు సిద్ధంగా ఉన్నాయి. అయితే అకాల వర్షాలు రైతులను భయపెడుతున్నాయి. గురువారం జిల్లాలో అక్కడక్కడ కురిసిన అకాల వర్షాలతో వందలాది క్వింటాళ్ల ధాన్యం తడువగా వరి పంట నేలకు ఒరిగింది. వాతావరణంలో మార్పులు చోటు చేసుకుంటుండడం, చల్లపడడం, ఆకాశం మబ్బులతో కమ్మేయడంతో ఎక్కడ అకాల వర్షాలు కురుస్తాయోనని రైతులు ఆందోళన చెందుతున్నారు.

పరుగులు తీస్తున్న రైతులు

జిల్లాలో వాతావరణం ఉన్నట్టుండి మారిపోవడంతో కేంద్రాల్లోని ధాన్యాన్ని కాపాడుకునేందుకు రైతులు పరుగులు తీస్తున్నారు. కోతకు వచ్చిన పొలాలు గాలి దుమారానికి, వర్షానికి అడ్డం పడుతాయని రాశులు ఉన్న ధాన్యం తడిస్తుందేమోనని ఆవేదన చెందుతున్నారు. ఎప్పుడు ఏ గాలి దుమారం వస్తుందోనని ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే పంటను కోసి కల్లాలు, కేంద్రాల్లో ఆరబెట్టుకున్న రైతులు కుప్పలుగా పోసి పట్టాలు పట్టుకునేందుకు ఉరుకులు పరుగులు పెడుతున్నారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో సరిపడ టార్పాలిన్‌లు అందుబాటులో లేకపోవడంతో తెలిసిన వారి వద్ద కొనుగోలు చేసి ధాన్యం రాశులపై కప్పుకుంటున్నారు.

పూర్తిస్థాయిలో తెరుచుకోని కొనుగోలు కేంద్రాలు

జిల్లాలో ఇప్పుడిప్పుడే ధాన్యం కొనుగోళ్లు చేపడుతున్నారు. రైతులు సైతం ధాన్యాన్ని కేంద్రాలకు తరలిస్తున్నారు. ఈ వానాకాలం సీజన్‌లో 6 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోళ్లకు అధికారులు లక్ష్యంగా పెట్టుకోగా 419 కేంద్రాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. అయితే ఇప్పటి వరకు 30 కేంద్రాలను ప్రారంభించగా ఇందులో 1000 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేపట్టారు. అయితే ఈ సీజన్‌లో రైతుల నుంచి సన్న ధాన్యాన్ని వేరుగా కొనుగోలు చేసేందుకు చర్యలు చేపడుతున్నారు. రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యాన్ని కేంద్రాల నుంచి రైస్‌మిల్లులకు తరలించేందుకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నారు. ఈ వానాకాలం సీజన్‌లో కొనుగోలు చేసిన ధాన్యాన్ని పలు రైస్‌మిల్లులకు కేటాయించారు.



లింగంపేటలో అకాల వర్షానికి తడిసిన వరి ధాన్యం

విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయాలి: డీఈవో



ప్రశంసా పత్రాలు అందిస్తున్న డీఈవో రాజు

కామారెడ్డి టౌన్, అక్టోబరు 17(ఆంధ్రజ్యోతి): విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయాలని డీఈవో రాజు తెలిపారు. సమగ్రశిక్ష ఆధ్వర్యంలో జిల్లా స్థాయి కళా ఉత్సవ్ కార్యక్రమాన్ని గురువారం శాంతినికేతన్ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. జిల్లాలోని వివిధ పాఠశాలలకు చెందిన సుమారు 120 మంది విద్యార్థినులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. విద్యార్థులు చదువులోనే కాకుండా సాంస్కృతిక కళా రంగాల్లో తమ ప్రతిభను చాటాలన్నారు. ఉపాధ్యాయులు వారిని ప్రోత్సహించి వారిలో ఉన్న సృజనాత్మక శక్తిని వెలికి తీయాలని డీఈవో రాజు తెలిపారు. ఈ పోటీల్లో గాత్ర సంగీతంలో సరస్వతీ విద్యామందిర్ విద్యార్థిని ప్రణయశ్రీ, వాయిద్యా సంగీతంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాల్వంచ విద్యార్థుల బృందం, నృత్య పోటీల్లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బీబీపేట విద్యార్థిని పూర్ణ చంద్రిక, స్పర్శిత, థియేటర్ ఆర్ట్స్‌లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దేవునిపల్లి విద్యార్థినుల బృందం, దృశ్యకళలో సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల లింగంపేట విద్యార్థిని సీహెచ్. క్రాంతి, సాంప్రదాయ కథల పోటీల్లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బీబీపేట విద్యార్థిని రేణుక రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ మానిటరింగ్ అధికారి వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతీ ఉద్యోగి ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలి

కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్



వైద్య శిబిరాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్

కామారెడ్డి టౌన్, అక్టోబరు 17(ఆంధ్రజ్యోతి): ప్రతీ ఉద్యోగి ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని, దైనందిన జీవితంలో ప్రతీ ఉద్యోగికి తన ఆరోగ్య పరిరక్షణ అవసరమని కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ తెలిపారు. జిల్లా అధికారుల సంక్షేమ సంఘం, టీఎస్‌జీవోస్, టీజీవోల ఆధ్వర్యంలో గురువారం ఉచిత ఆరోగ్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగులకు ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించడం అభినందనీయమని అన్నారు. సీబీపీ, ఎల్ఎఫ్‌టీ, బ్లడ్ యూరియా, ఏ1సీ మొదలగు పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, డీపీడబ్ల్యుఏ అధ్యక్షుడు రాజారాం, కార్యదర్శి దయానంద్, టీఎన్‌జీవో జిల్లా అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు భూమన్న, టీజీ వో అధ్యక్షుడు దేవేందర్, కార్యదర్శి సాయిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వాల్మీకి గొప్ప కవి, తత్వవేత్త

మహర్షి వాల్మీకి గొప్ప కవి, తత్వవేత్తగా పేరు గడించారని కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అన్నారు. వాల్మీకి జయంతిని రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర పండుగగా ప్రకటించినందున జిల్లా కార్యాలయ సముదాయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాల్మీకి చిత్రపటానికి కలెక్టర్ పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం

గాంధారి: మండలంలోని సీతాయిపల్లి గ్రామంలో గురువారం వరి కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఇబ్బందులు లేకుండా కొనుగోలు చేయాలని తెలిపారు. రైతులకు అన్నివిధాలుగా కొనుగోలు సెంటర్‌లలో సౌకర్యాలు కల్పించి వారికి తూకం చేయాలని అన్నారు. రైతులు నాణ్యమైన వరి ధాన్యాన్ని తేమ శాతం లేకుండా చూడాలని సూచించారు. అనంతరం మండలంలోని ముదెల్లి గ్రామంలో అంగన్‌వాడి, ప్రాథమిక పాఠశాలను పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం వడ్డించాలని అన్నారు. సమయపాలనతో విద్యాబోధన చేయాలని ఉపాధ్యాయులకు తెలిపారు. సమయానికి రాని ఉపాధ్యాయులపై చర్యలు ఉంటాయని అలాగే విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలలో చదువుకునేలా అవగాహన కల్పించాలని అన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యను అందించినప్పుడే విద్యార్థుల సంఖ్య పెరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పరమేష్, తహసీల్దార్ సతీష్‌రెడ్డి, ఎంపీడీవో రాజేశ్వర్, సింగిల్‌విండో చైర్మన్ సాయిరాం, సింగిల్ విండో మాజీ చైర్మన్ శ్రీనివాస్, ఉపాధ్యాయురాలు కవిత తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీవో కార్యాలయం
వినియోగం ఎప్పుడు!?

- ఎక్కడ చూసినా చెత్తాచెదారం
- అసంపూర్తిగా ఎంపీడీవో కార్యాలయ అతిథి గృహం
- వెక్కిరిస్తున్న తుప్పుపట్టిన కిటికీలు
- పట్టింపు లేని అధికారులు, పాలకులు



ఎంపీడీవో కార్యాలయ భవనం

నిజాంసాగర్, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): నిజాంసాగర్ మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయ ఆవరణ చెత్తాచెదారంతో నిండుకుపోయింది. అధికారులు, పాలకులు చూసీ చూడనట్లుగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఎంపీపీ కాల పరిమితి ముగిసిపోవడంతో అధికారులు పట్టించుకోవడం లేదని మండలవాసులు వాపోతున్నారు. మండల కేంద్రంలో ఎంపీడీవో ఐకేపీ కార్యాలయం పక్క పక్కన ఈ కార్యాలయాలు నిర్మించి 30 ఏళ్లు గడిచింది. కార్యాలయం శిథిలావస్థకు చేరడంతో అధికారులు పట్టింపు లేనట్లుగా ఉండటం విశేషం. కార్యాలయ ఆవరణ చెత్త నిండి ఉన్నప్పటికీ చెత్తను తొలగించాలని చిత్తశుద్ధి కూడా లేకుండా పోయింది. కార్యాలయ పచ్చదనం, పరిశుభ్రత 10 ఏళ్ల కిందట నాటిన మొక్కలు కూడా ఆనవాళ్లు లేకుండా పోయాయి. ఎంపీడీవో కార్యాలయాన్ని ఐదు సంవత్సరాలకు ఒకసారి రంగులు వేస్తున్నారే తప్ప కార్యాలయానికి కిటికీలు తుప్పుపట్టిపోతున్నా వాటి స్థానంలో కొత్తవి ఏర్పాటు చేయించాలని ఆలోచన లేకపోవడం గమనార్హం. పదేళ్ల కింద ఎంపీడీవో కార్యాలయంపైన అతిథి గృహాలు నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. కానీ నిధులు సరిపడక అతిథి గృహ నిర్మాణానికి నిధులు మంజూరు చేయించాలని మర్చిపోతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇదే ఆవరణలో గతంలో హౌసింగ్ శాఖ కార్యాలయం కూడా నిర్మాణం చేశారు. 10 ఏళ్ల కిందటనే హౌసింగ్ కార్పొరేషన్‌ను ఎత్తివేసింది. దీంతో కార్యాలయం నిరుపయోగంగా మిగిలిపోయింది. తహసీల్దార్ కార్యాలయ, పాత సామగ్రి, పురాతన బీరువాలను హౌసింగ్ కార్పొరేషన్ కార్యాలయంలోని పారవేశారు. కార్యాలయాన్ని అంగన్‌వాడీ మండల కార్యాలయాన్ని వినియోగంలోకి తేవాలని అధికారులు సూచించినప్పటికీ అప్పట్లోపై అధికారుల ఆదేశాలను బేఖాతరు చేశారు. దీంతో సమావేశాలు అంగన్‌వాడీ కేంద్రాల్లోనే నిర్వహిస్తున్నారు. సంబంధిత అధికార యంత్రాంగం స్పందించి కార్యాలయ చెత్తాచెదారాన్ని తొలగించడంతో పాటు పైన నిర్మాణం చేపట్టిన వాటికి నిధులు మంజూరు చేసి పూర్తి చేయాలని ప్రజలు కోరుతున్నారు.



కార్యాలయంలో పేరుకుపోయిన చెత్తా చెదారం



పగిలిన కిటికీ అద్దాలు

లక్షలు పోసి నిర్మించినా.. లక్ష్యం నెరవేరని రైతు వేదికలు

● రైతులకు అందుబాటులోకి రాని రైతు వేదికలు ● ఏవోలు ఉన్నప్పటికీ రైతులు వెళ్లలేని పరిస్థితి ● అధ్వానంగా మారిన మరుగుదొడ్లు ● నీటి వసతి కరువు



ధర్మారావుపేటలో నిరుపయోగంగా ఉన్న రైతు వేదిక


బోరువేసి వదిలిసిన దృశ్యం


లింగంపల్లి రైతువేదిక వద్ద నిరుపయోగంగా మరుగుదొడ్లు

సదాశివనగర్, అక్టోబరు 17(ఆంధ్రజ్యోతి):జిల్లా వ్యాప్తంగా రైతులకు వ్యవసాయ సూచనలు, పంటలపై చర్చించుకోవడానికి లక్షలు పోసి నిర్మించిన రైతువేదికలు అందుబాటులో లేకపోవడంతో రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారు.జిల్లాలో 104 రైతువేదికలు ఒక్కొక్కటి రూ.22లక్షలు వెచ్చించి ఆగమేఘాల మీద నిర్మించినప్పటికి ఉపయోగంలేకపోయింది. 25శాతం మాత్రమే గ్రామానికి అందుబాటులో ఉండి కొంతవరకు ఉపయోగపడుతున్నప్పటికి 75శాతం ఊరుచివరన అటవీ ప్రాంతానికి సమీపంలో నిర్మించడంతో ఆ నిర్మానుష్య ప్రదేశానికి మహిళ వ్యవసాయ విస్తరణాధికారులు వెళ్లడానికి భయపడుతున్నట్లు స్థానికులు అంటున్నారు. జిల్లా వ్యాప్తంగా 104 మంది వ్యవసాయవిస్తరణాధికారులు 25 మంది వ్యవసాయాధికారులు ఇందులో 87 మంది రెగ్యులర్,12 మంది ఔట్‌సోర్సింగ్, 5గురు ఆత్మకమిటీ సిబ్బంది పనిచేస్తునప్పటికి రైతులకు చర్చించుకోవడానికి ఎలాంటి వేదికలు అందుబాటులోకి లేకపోవడంతో వ్యవసాయాధికారులు కూడాగ్రామాలలోని ప్రధాన కూడళ్ల వద్ద, గ్రామపంచాయతీల వద్ద రైతులకు పంటలపై అవగాహన కార్యక్రమం తెగుళ్ల నివారణపై సూచనలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని వాపోతున్నారు.

● నీరుగారుతున్న రైతువేదికల ఏర్పాటు లక్ష్యం

రైతులకు వ్యవసాయ పంటలపై అవగాహన పంటల సాగు వివరాలు పురుగుమందుల వాడకం సేంద్రియ వ్యవసాయంపై అవగాహన కార్యక్రమం నిర్వహించడానికి మంచి ఉద్దేశ్యంతో రైతువేదికలు నిర్మాణం చేపట్టినప్పటికి 75శాతం జిల్లాలో రైతువేదికలు ఉపయోగంలో లేక రైతులు వినియోగించుకోలేక ప్రభుత్వ ఆచరణ నీరుగారిపోతుందని అనేక మంది రైతులు వాపోతున్నారు. కొన్ని రైతువేదికలలో రైతులకు ప్రొజెక్టర్ ద్వారా పంటల వివరాలు సాగు వివరాలు తెలియజేయాలన్న విద్యుత్ వసతి లేని రైతువేదికలు ఎన్నో ఉన్నట్లు జిల్లా అధికారులు చెబుతున్నారు. ఊరు చివర రైతువేదికలు నిర్మించడంతో వ్యవసాయ అధికారులు కాని విస్తీరణాధికారులు కాని బిక్కుబిక్కుమంటూ ఒక్కరే ఉండాల్సిన పరిస్థితి ఏర్పడడంతో అటువైపు వెళ్లకుండా గ్రామంలో రైతులు ఉన్నచోటనే కార్యక్రమాలు నిర్వహించాల్సిన పరిస్థితి ఏర్పడినట్లు అంటున్నారు.

● ఆగమేఘాల మీద నిర్మించడంతో నాణ్యతా లోపం

జిల్లా ఉన్నతాధికారులు నెలలవ్యవధిలో నిర్మించాలని కాంట్రాక్టర్లపై ఒత్తిడి తేవడంతో నాణ్యత లోపంతో అనేక రైతువేదికలు నిర్మించినట్లు రైతులు తెలుపుతున్నారు. దీని ద్వారా నాణ్యత పర్యవేక్షించే అధికారులు పూర్తిగా కరువై కేవలం కమిషన్లకు ఆశపడి బిల్లులు చేయడంతో నిర్మించిన కొన్ని రోజులకే ప్లాట్‌ఫాంలు కుంగిపోవడం,కొన్ని రైతువేదికలు బీటలు వారడం జరిగింది. ఉత్నూర్ రైతువేదికలో ఏర్పాటుచేసిన టైల్స్ పూర్తిగా కుంగిపోవడంతో రాత్రి వేళలో పాములు ప్రవేశించే అవకాశం కూడా ఉన్నట్లు రైతులు పేర్కొంటున్నారు. రైతువేదికలు నిర్మించినప్పటికీ దాని యొక్క మెయిటెనెన్స్ కోసం వాచ్‌మెన్‌ను ఏర్పాటుచేయకపోవడంతో అసాంఘిక కార్యకలపాలు కొనసాగుతున్నట్లు రైతులు వాపోతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం లక్షల్లో ఖర్చుచేసి నిర్మించిన రైతువేదికలపై దృష్టిసారించి నీటి వసతి ఏర్పాటుచేసి రైతువేదికలను శుభ్రం చేయడానికి అటెండర్‌లను నియమిస్తే బాగుంటుందని పలువురు రైతులు కోరుతున్నారు.

నాణ్యత లోపం స్పష్టంగా కనిపిస్తుంది



రైతువేదికలు మంచి ఆలోచనతో నిర్మించినప్పటికీ ఇంజనీరింగ్ అధికారుల పర్యవేక్షణ చేయకపోవడంతో నాణ్యత లోపం బాగా ఏర్పడింది. దీంతో ఎక్కువ రైతువేదికలు టైల్స్ పగలిపోవడం,కుంగిపోవడం జరిగింది. నెలల వ్యవధిలో నిర్మించడంతో సిమెంట్ వాటర్ క్యూరింగ్ కాక బీటలు వారడం తరుచుగా ఏర్పడడంతో నిర్మాణం ఇంత నాణ్యత లోపంగా ఎలా జరిగిందని రైతులు అంటున్నారు. ఇప్పటికైనా రైతువేదికల్లో వసతులు కల్పించి రైతులకు సేవలు అందించాలి.

- సాయాగౌడ్ (రైతు, కుప్రియాల్)

చందూర్ ఎంపీడీవో కార్యాలయానికి తాళం


ఎంపీడీవో కార్యాలయానికి తాళం వేసిన యజమాని

మోస్రా,అక్టోబరు 17(ఆంధ్రజ్యోతి): చందూర్ మండల ఎంపీడీవో కార్యాలయం అద్దె భవనంలో కొనసాగుతున్న విషయం విదితమే.ఇట్టి అద్దె భవనంలో గత 48నెలలుగా ఎంపీడీవో కార్యాలయం కొనసాగుతుంది. అయితే అద్దెను 26నెలలుగా కట్టకపోవడంతో యాజమాని ఆగ్రహించి అద్దెకట్టాలని తాళం వేశారు.దీంతో దాదాపు ఒకగంట పాటు కార్యాలయం పనులు కుంటుపడిన వైనం ఎంపీడీవో కార్యాలయం బయట అధికారులు ఉండగా అనంతరం ఎంపీడీవో నీలావతి భవనం యాజమానితో మాట్లాడి ప్రభుత్వం నుండి మాకు అద్దె కట్టడానికి నిధులు రావట్లేదు అందుకనే కట్టలేకపోయాం ఇప్పుడు పై అధికారులతో మాట్లాడి అద్దె డబ్బులు కట్టిస్తామని హామీ ఇవ్వగా యాజమాని ఎంపీడీవో చేతికి తాళం ఇచ్చారు అని ఎంపీడీవో నీలావతి తెలిపారు.

భక్తిశ్రద్ధలతో ఆశ్వీజ పౌర్ణమి పూజలు

నిజామాబాద్ కల్చరల్, అక్టోబరు 17(ఆంధ్రజ్యోతి):ఆశ్వీజమాస పౌర్ణమి పురస్కరించుకొని ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేదపండితుల వేదమంత్రోచ్చరణలతో ఆలయాల్లో అభిషేకాలు ప్రత్యేక పూజలు జరిపారు. పలుఆలయాల్లో సామూహిక సత్యనారాయణ వ్ర తాలు, పౌర్ణమి పూజలు సాగాయి. జిల్లా కేంద్రంలోని లలితాదేవి ఆలయంలో పౌర్ణమిని పురస్కరించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు పూజించిన పాలను అందజేశారు. గోల్‌హనుమాన్ దేవాలయంలో కొలువుదీరిన అంజనేయ స్వామికి వేదోక్తంగా పంచామృత అభి షేకాలు నిర్వహించి భక్తులకు మహా అన్నప్రసాదాన్ని అందిం చారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు రాజ్ ఆచార్య ఆలయ కార్యనిర్వాహణ అధికారి వేణు, జూనియర్ అసిస్టెంట్ ఆంజనేయులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్లపై కూరగాయలను విక్రయించరాదు

సుభాష్‌నగర్, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): రోడ్లపై కూరగాయలను విక్రయించరాదని నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్పగంగారెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని శ్రద్ధానంద్ గంజ్‌లోగల కూరగాయల హోల్‌సెల్ మార్కెట్‌ను గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. మార్కెట్‌లోని దుకాణా యజమానులు దుకాణం స్థలం ఉన్నంత వరకే కూరగాయలు విక్రయించాలని కోరారు. రోడ్లపై కూరగాయలను విక్రయించరాదని దుకాణాదారులకు హెచ్చరించారు. మార్కెట్‌లో ఉన్న సమస్యలపై మార్కెట్ కమిటీ అధికారులతో కలిసి పరిశీలించారు. ట్రాఫిక్ కూడా అంతరాయం లేకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఉరేసుకొని ఒకరి ఆత్మహత్య

భీమ్‌గల్, అక్టోబరు17(ఆంధ్రజ్యోతి), తాగుడుకు బానిసై ఉరివేసుకొని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన భీమ్‌గల్ పట్టణ కేంద్రంలో చోటు చేసుకుంది. ఎస్సై మహేష్‌కుమార్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పట్టణ కేంద్రంలో శివగల్లికి చెందిన దడివే రాజేందర్(59) గత కొన్ని ఏళ్లుగా తాగుడుకు బానిసయ్యాడు. ఇందులో భాగంగానే బు.దవారం తాగి ఇంటికి వచ్చిన రాజేందర్‌ను భార్య ఎందుకు తాగి వచ్చవు అని అడగడంతో కోపంతో ఇంటి నుంచి వెళ్ళి అడ్డగుట్ట పరిసర ప్రాంతంలో చెట్టుకు లుంగీతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్టు మృతుని భార్య దడివే శోభ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్టు ఎస్సై తెలిపారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని ఒకరి మృతి

బోధన్‌రూరల్,అక్టోబరు 17(ఆంధ్రజ్యోతి): సాలూర మండలంలోని సాలూర, నాగన్‌పల్లి ప్రధాన రహదారిపై బుధవారం రాత్రి గుర్తు తెలియని వాహనంఢీకొనడంతో వ్యక్తి తీవ్ర గాయాలపాలయ్యాడని బోధన్ రూరల్ ఎస్ఐ మచ్చేందర్ రెడ్డి తెలిపారు. బీహార్‌కు చెందిన అక్షయ్ కుమార్(30)అనే వ్యక్తి సమీప గ్రామాలలో కూలీ పని చేస్తుండేవాడన్నారు. బుధవారం రాత్రి నడుచుకుంటూ వెళ్తుండగా మార్గమధ్యంలో గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో తీవ్ర గాయాలు కాగా చికిత్స నిమిత్తం బోధన్ ఆసుపత్రికి తరలించామన్నారు. చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడన్నారు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి అన్ని కోణాల్లో దర్యాప్తు చేపడుతున్నామన్నారు. గుర్తు తెలియని వాహన వివరాలను సీసీ ఫుటేజీల ద్వారా సేకరిస్తున్నామన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్ ఆయిల్ చోరీ

ఆర్మూర్‌టౌన్, అక్టోబరు17(ఆంధ్రజ్యోతి), మున్సిపల్ పరిధిలోని పెర్కిట్‌లో గుర్తుతెలియని దొంగలు బుధవారం రాత్రి ట్రాన్స్‌ఫార్మర్ నుంచి ఆయిల్‌ను ఎత్తుకెళ్ళారు. రైతు బట్టు భూమేష్ పొలం వద్ద గల ఎస్ఎస్ 51/ 100 కెవిఏ గల ట్రాన్స్‌ఫార్మర్‌ను గుర్తుతెలియని దొంగలు ధ్వంసం చేసి ఆయిల్‌ను ఎత్తుకెళ్ళినట్టు లైన్ ఇన్స్‌పెక్టర్ ఆలూర్ గంగారాం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

బంగారు గొలుసు చోరీ

నిజామాబాద్ అర్బన్, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి):ఇంట్లో కేవలం ఒక వృద్ధుడు ఉన్న విషయాన్ని గమనించి ఇంట్లోకి వచ్చిన దుండగుడు మాయమాటలు చెప్పి ఆ వృద్ధుని మెడలోని బంగారు గొలుసును చోరీ చేసిన ఘటన నగరంలో జరిగింది. బుధవారం సాయంత్రం నగరంలోని న్యూ ఎన్‌జీవోస్ కాలనీలో నివాసం ఉండే సిద్ధిరాములు ఇంట్లోకి ఓ గుర్తుతెలియని వ్యక్తి వచ్చి మాటా మాటా కలిపి ఆయన మెడలోని రెండు తులాల గొలుసును లాక్కొని వెళ్లిపోయాడు. వెంటనే బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేయగా సీసీటీవీ ఫుటేజీ ఆధారంగా పోలీసులు ఇద్దరిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. సంఘటన స్థలాన్ని సీసీఎస్ టౌన్ ఇన్స్‌పెక్టర్ సురేష్, టౌన్ సీఐ శ్రీనివాస్‌రాజ్, మూడవ టౌన్ ఎస్సై-2 నర్సయ్యలు పరిశీలించారు.

జిల్లాస్థాయి పోటీలకు జట్ల ఎంపిక

భీమ్‌గల్, అక్టోబరు17(ఆంధ్రజ్యోతి), జిల్లాస్థాయి కబడ్డీ పోటీలకు అండర్ -14, అండర్ 17 బాలబాలికల జట్లను గురువారం ఎంపిక చేశారు. వేల్పూర్, భీమ్‌గల్ మండలాలకు చెందిన ప్రత ఈపాఠశాల నుంచి నలుగురు విద్యార్థులు పాల్గొన్నగా ఈ సెలక్షన్ ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఎంపిక చేశారు. ఎంపికైన వీరు శుక్రవారం నుంచి సిర్నపల్లిలో జరిగే జిల్లాస్థాయి పోటీలలో ప్రాతినిధ్యం వహించనున్నారని రమణ తెలిపారు. ఎంపికలో ఎంఈవో స్వామి, ఆయా పాఠశాల పీడీలు, పీఈటీలు పాల్గొన్నారు.

వెంకన్న ఆలయంలో ప్రత్యేక పూజలు

ముప్కాల్, అక్టోబరు17(ఆంధ్రజ్యోతి), ముప్కాల్ మండలంలోని వెంచిర్యాల్ గ్రామంలో బంగారు వెంకన్న ఆలయంలో పౌర్ణమిని పురస్క రించుకొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకుడు ఆధ్వర్యంలో గురువారం మహాయజ్ఞం నిర్వహించి అనంతరం అన్నదానం నిర్వహించారు. ప్రతీనెల పౌర్ణమి రోజు ప్రత్యేక పూజలతో పాటు అన్నదానం నిర్వహిస్తున్నట్టు ఆలయ నిర్వాహకులు తెలిపారు.


వెంచిర్యాల్‌లో వెంకన్న సన్నిదిలో హోమం పాల్గొన్న భక్తులు

బషీరాబాద్‌లో కబడ్డీ క్రీడాకారుల జోనల్ సెలక్షన్స్


బషీరాబాద్‌లో కబడ్డీ జోనల్ సెలక్షన్‌కు ఎంపికైన క్రీడాకారులు

కమ్మర్‌పల్లి, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): మండలంలోని బషీరాబాద్ ఉన్నత పాఠశాలలో గురువారం కమ్మర్‌పల్లి, ఏర్గట్ల, మోర్తాడ్ మండలాలకు చెందిన కబడ్డీ క్రీడాకారుల అండర్ 14, 17 బాలబాలికల జోనల్ సెలక్షన్స్ గురువారం మండల విద్యాధికారి ఎస్.ఆంధ్రయ్య అధ్యక్షతన జరిగాయి. పాఠశాలలో నిర్వహించిన కబడ్డీ క్రీడల్లో కమ్మర్‌పల్లి, ఏర్గట్ల మండలాలకు చెందిన కబడ్డీ క్రీడాకారులు తమ ప్రతిభను కనబర్చగా వారిలో జోనల్ సెలక్షన్స్ చేశారు క్రీడల్లో అసమాన ప్రతిభను కనబర్చి జోనల్‌కు ఎంపికైనా క్రీడాకారులను అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కనక గంగాధర్, గ్రామస్తులు శ్రీరాముల మురళి, వీడీసీ సభ్యులు, వ్యాయమ ఉపాధ్యాయులు ప్రేమ్‌కుమార్, మూడు మండలాల వ్యాయమ ఉపాధ్యాయుల, స్థానిక ఉపాధ్యాయులు రవీందర్ మధుసూదన్ శ్రీనివాస్, సుభాష్, రాజు విద్యార్థిని విద్యార్థులు క్రీడాకారులు పాల్గొన్నారు.

విగ్రహాలు ఎత్తికెళ్లిన వారిపై చర్యలు తీసుకోవాలి


సీఐకి వినతి పత్రం అందిస్తున్న కాలనీవాసులు

కామారెడ్డిటౌన్,అక్టోబరు 17(ఆంధ్రజ్యోతి):కామారెడ్డి పట్టణంలోని హౌసింగ్ బోర్డు- లలితనగర్ కాలనీలో బుధవారం అర్ధరాత్రి గ్రామదేవతల విగ్రహాలు ఎత్తికెళ్లినవారిపై చర్యలు తీసుకోవాలని హౌసింగ్‌బోర్డు కాలనీ అసోసియేషన్ సభ్యులు పట్టణ సీఐ చంద్రశేఖర్‌రెడ్డికి వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లలితానగర్ కాలనీలో గ్రామదేవతలైన పోచమ్మ, ముత్యాలమ్మ, లక్ష్మమ్మ ఆలయంలో విగ్రహాలు,అమూల్యమైన వస్తువులు అపహారణ జరిగిందని తెలిపారు.తక్షణమే దోషులను గుర్తించి వారిపై కఠినచర్యలు తీసుకోవాలని పోలీసులను కోరినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు మంచిరవి, ప్రధాన కార్యదర్శి బాదవత్ లక్ష్మన్‌నాయక్, అంజయ్య, సాయిలు,సిద్దరామాగౌడ్, స్థానిక కౌన్సిలర్ నిట్టుకృష్ణమోహన్,నాయకులు నిట్టు వేణుగోపాల్‌రావు తదితరులు పాల్గొన్నారు.

మెండోరలో శ్రీవారి పల్లకీ సేవ ఊరేగింపు

మెండోర, అక్టోబరు17(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో స్వామివారి పల్లకీసేవను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో పౌర్ణమి రోజు పురస్కరించుకొని స్వామివారి ఉత్సవ మూర్తులను గోవిందనామాలతో ఆలయం చుట్టూ ఊరేగించారు. పల్లకీసేవ ముందు మహిలు మంగళహారతులతో భక్తులు ఊరేగించారు. అనంతరం భక్తులకు అన్నదాన సత్రం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామప్రజలు, పాల్గొన్నారు.

విద్యుత్ డీఈ హరిచంద్‌నాయక్‌కు సన్మానం

ఆర్మూర్‌టౌన్, అక్టోబరు17(ఆంధ్రజ్యోతి):పట్టణంలోని జిరాయత్‌నగర్‌లో విద్యుత్ డీఈ కార్యాలయంలో గురువారం విద్యుత్ డీఈ హరిచంద్‌నాయక్‌కు 1104యూనియన్ నాయకులు శాలువ, పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఇటీవల సాధారణ బదిలీలో డీఈ హరిచంద్‌నాయక్ నిర్మల్ జిల్లాలో ఎంటీటీ విభాగానికి బదిలీ కావడం జరిగింది. డీఈ హరిచంద్‌నాయక్ విద్యుత్ కార్మికు లకు పక్షపాతిగా వ్యవహారించి రావల్సిన బెనిఫిట్‌లను ఇప్పించారని తన సేవల ను మరిచిపోలేమని యూనియన్ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో 1104యూనియన్ డివిజన్ అధ్యక్షుడు సంజీవ్, ప్రధానకార్యదర్శి నరేంధర్‌నాయక్, సతీష్‌గౌడ్, ప్రదీప్‌గౌడ్,నర్సయ్య, వేణుగోపాల్, షకీల్, రాజేశ్వర్, లక్ష్మణ్‌గౌడ్, హరిశంకర్, రవీంధర్, తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి సరుకుల అందజేత

భిక్కనూరు, అక్టోబరు 17(ఆంధ్రజ్యోతి):మండలంలోని కంచర్ల గ్రామానికి చెందిన మంగళి నారాయణ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెం దాడు. ఈ మేరకు గ్రామానికి చెందిన మట్టెరాంరెడ్డి నిరుపేదలైనా మృతుడి కుటుంబానికి నెలకు సరిపడా నిత్యావసర సరుకులను గురువారం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ నిరుపేద కుటుంబమైనా నారాయణ కుటుంబానికి దాతలు సహకరించాలరు.ఈకార్యక్రమంలో గ్రామస్థులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

తాడ్వాయి,అక్టోబరు 17(ఆంధ్రజ్యోతి):మండలంలోని వివిధ గ్రామాలకు సంబంధించిన సీఎంఆర్ఎప్ చెక్కులను పంపిణీచేసినట్లు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జూకంటి వెంకట్‌రెడ్డి తెలిపారు. సీఎంఆర్ఎస్ చెక్కులను త్వరగా రావడానికి కృషిచేసిన ఎమ్మెల్యేకు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నరేందర్‌రెడ్డి, అధికార ప్రతినిధి మహ్మద్ అలీ, మాజీ సర్పంచ్ సంజీవ్,ఎంపీటీసీ తదితరులు పాల్గొన్నారు.

బోధన్‌లో ప్రైవేటు డిగ్రీ, పీజీ కళాశాల యాజమాన్యాల నిరసన


సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు నల్లబ్యాడ్జీలతో నిరసన

బోధన్‌రూరల్,అక్టోబరు 17(ఆంధ్రజ్యోతి): ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయాలని కోరుతూ ప్రైవేటు డిగ్రీ, పీజీ కళాశాలల యాజమాన్యాలు గురువారం బోధన్‌లో సబ్‌కలెక్టర్ కార్యాలయం ఎదుట మూతికి నల్లబ్యాడ్జీలు కట్టుకుని వినూత్న నిరసన కార్యక్రమం చేపట్టారు. పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా నుంచి సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి సబ్‌కలెక్టర్ కార్యాలయం ఎదుట నోటికి నల్ల గుడ్డలు కట్టుకుని వినూత్న నిరసన వ్యక్తం చేశారు. అనంతరం సబ్ కలెక్టర్ వికాస్ మహతోకు వినతిపత్రం అందించారు. రాష్ట్ర ప్రైవేటు డిగ్రీ, పీజీ కళాశాలల అసోసియేషన్ పిలుపు మేరకు నాల్గవ రోజు కార్యక్రమంలో భాగంగా వినూత్న నిరసన చేపట్టామన్నారు. ఈ సందర్భంగా ప్రైవేటు కళాశాలల నిర్వాహకులు, అధ్యాపకులు మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న ఫీజురియింబర్స్‌మెంట్ బకాయిలను ప్రభుత్వం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కళాశాలలో తరగతి గదులలో విద్యార్థులకు బోధించే మేము నేడు కావాలని రోడ్డుపైకి వచ్చి విద్యార్థులను ఇబ్బందులకు గురిచేయడం లేదని కళాశాలల యొక్క ఆర్థిక అసక్తతను ప్రభుత్వానికి స్థానిక సబ్‌కలెక్టర్ ద్వారా తెలియజేస్తున్నామన్నారు. ప్రైవేటు కళాశాలల నిర్వహణ భారంగా మారిందని అందు కొరకు నిరవధిక బంద్ కార్యక్రమం చేపడుతున్నామన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి ఫీజు బకాయిలు విడుదల చేసినట్లయితే విద్యార్థులకు రాబోయే రోజులలో నాణ్యమైన విద్యను అందించే అవకాశం ఉంటుందన్నారు. అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని ప్రభుత్వం వెంటనే స్పందించాలన్నారు. ఈ కార్యక్రమంలో మిమ్స్ కళాశాల కరస్పాండెంట్ శ్రీనివాస రాజు, ఉషోదయ డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ సూర్యప్రకాష్, ఎస్వీ డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ సాయిరెడ్డి, విజయసాయి డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ జావీద్, రవి పటేల్, సంఘం అధ్యక్షుడు హరికృష్ణ, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ గంగాధర్, అధ్యాపకులు శ్రీకాంత్, దత్తు, శేఖర్, పవన్, నితిన్, దశరథ్, అమ్జద్, తేజస్విని, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలి

● జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి జగన్నాథచారి


అమీనాపూర్‌లో పాడి గేదులను పరిశీలిస్తున్న జగన్నాథచారి

వేల్పూర్, అక్టోబరు17(ఆంధ్రజ్యోతి): మండలం అమీనాపూర్ గ్రా మంలో మండల పశువైద్య శాఖ ఆధ్వర్యంలో గురువారం చేపట్టిన పశువులకు ఉచిత గాలికుంటు నివారణ టీకాల కార్యక్రమాన్ని జిల్లా పశుసం వర్ధకశాఖ అధికారి జగన్నాథచారి ఆకస్మికంగా తనిఖీ చేశారు. పశువులకు గాలికుంటు నివారణ టీకాలు ఇచ్చే కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. గ్రామంలో పశువుల సంఖ్య ఎంత ఉందని, ప్రస్తుతం ఆ పశువుల ఆరోగ్య స్థితి గదులు ఏవిధంగా ఉన్నాయని ఆ గ్రామ రైతులను అడిగితెలుసుకున్నారు. పశువు పోషణ పట్ల రైతులు ప్రత్యేక శ్రద్ధ చూపుతూ పశువులు అనారోగ్యానికి గురైన వ్పుడు వెంటనే మండల పశువైద్యాధికారిణి సంప్రదించాలని సూచించారు. ఈకార్యక్రమంలో మండల పశువైద్యాధికారి సంతోష్‌రెడ్డి, సిబ్బంది సురేష్, గంగాధర్, మౌలాన, జావిద్, వసంత, పాడి పశువుల రైతులు పాల్గొన్నారు.

జక్రాన్‌పల్లి: పశువులకు తప్పనిసరిగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని జిల్లా సంయుక్త సంచాలకులు డాక్టర్ జగన్నాథచారి అన్నారు. గురువారం మండలంలోని చింతలూర్ గ్రామంలో పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల శిబిరాన్ని ఆయన సందర్శించారు. ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారిణి పశువైద్యాధి కారిణి డాక్టర్ శిరీష, గోపాల మిత్ర రాజ్‌కుమార్, సిబ్బంది, వీడీసీసభ్యులు,గ్రామస్థులు పాల్గొన్నారు.

ముప్కాల్: బాల్కొండ మండం కేంద్రంలో పశువులకు, గేదేలకు ఉచిత గాలికుంటు వ్యాధి టీకాలు వేస్తున్నట్టు మండల పశువైద్యాధికారి గౌతమ్‌రాజ్ తెలిపారు. గురువారం బాల్కొండ ఉమ్మడి మండల కేంద్రంలోని ఆయా గ్రామాల్లో చేపడుతున్న ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వినియోగించుకోవాలని తెలిపారు.

నవీపేట: మండలంలోని కమలాపూర్, మహంతంలలో గురువారం పశువులకు గాలికుంటు నివారణ టీకాలు అందజేశారు. రెండు గ్రామాలలో కలుపుకుని 674పశువులకు టీకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పశువైద్య శాఖ అధికారి నరేందర్, డీఎల్‌వో, హుస్సేన్, రవి, తదితరులున్నారు.

రుద్రూరు: మండలం అక్బర్‌నగర్ గ్రామంలో గురువారం ఆవులు, గేదేలు, దూడలకు గాలికుంట నివారణ టీకాలు వేయడం జరిగిందని మండల పశువైద్యాధికారి సంతోష్‌కుమార్ పేర్కొన్నారు.

రాజంపేట: కామారెడ్డి జిల్లా రాజంపేట మండల కేంద్రంలోని గురువారం పాడి పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను వేసినట్లు జిల్లా సహాయ సంచాలకుడు సంజయ్‌కుమార్‌తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి అనిల్‌రెడ్డి, సిబ్బంది రాజవీరయ్య, హాజీ, రమేష్,రాములు,రాజేశ్వర్ రైతులు పాల్గొన్నారు.

దోమకొండ: మండలంలోని అంచనూర్ గ్రామంలో బుధవారం పాడి పశువులకు ప్రభుత్వ పశువర్ధకశాఖ ద్వారా ఉచితంగా గాలి కుంటు టీకాలు వేసినట్లు మండల పశువైద్యాధికారి శివ తెలిపారు. కార్యక్రమంలో స్టాక్ అసిస్టెంట్ కిషోర్, వెటర్నరీ అసిస్టెంట్ భూమయ్య, లింగం, బాబు, లక్ష్మీకాంత్, రైతులు పాల్గొన్నారు.

తాడ్వాయి:మండలంలోని కృష్ణాజీవాడి గ్రామంలో ఆవులు,గేదెలకు ఉచిత గాలికుంటూ వ్యాధి నివారణ టీకాలు వేసినట్లు మండల వైద్యాధికారి రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పోచయ్య, కొండల్‌రెడ్డి,ప్రేమ్‌సింగ్,గంగారాం, బాలచందర్,కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

రోడ్డుప్రమాదంలో యువకుడి మృతి

● ఒకరికి తీవ్ర గాయాలు

కమ్మర్‌పల్లి, అక్టోబరు 17(ఆంధ్రజ్యోతి): కమ్మర్‌పల్లి మండల శివారులోని హసాకొత్తూర్ రోడ్డులోగల ఒక ప్రైవేటు పాఠశాల దగ్గరలో బైక్‌అదుపుతప్పి ఏర్గట్ల మండలం తాళ్లరాంపూర్ గ్రామానికి చెందిన దిబ్బ అనిల్ (20) అక్కడికక్కడే మృతిచెందగా బైక్‌పై ఉన్నమరో వ్యక్తి ఇనుగూర్తి శివరాజ్ కు తీవ్రగాయాలయ్యాయి ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. కమ్మర్‌పల్లి ఎఎస్సై నరేందర్ కథనం ప్రకారం సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. తాళ్లరాంపూర్ నుంచి పల్సర్ బైక్ పై అనిల్, శివరాజ్ కలిసి కమ్మర్‌పల్లి మండలంల బషీరాబాద్ గ్రామానికి బర్తేడే ఫంక్షన్ నిమిత్తం బుధవారం రాత్రి వెళ్లి అర్ధరాత్రి తిరుగు పయనమయ్యారు. కమ్మర్‌పల్లి గ్రామ శివారులోని ప్రైవేటు పాఠశాల వద్ద మూల మలు వద్ద బైక్‌ను అతివేగంగా నడపడంతో బైకు అదుపుతప్పి వ్యవసామతోటలోకివెల్లి పడిపోవడంతో దిబ్బ అనిల్ అక్కడికక్కడే మరణించగా వెనకాల కూర్చున్న శివరాజ్ తీవ్రంగా గాయపడ్డాడు. గురువారం ఉదయం మృతుని పెద్దనాన్న దిబ్బ గంగాధర్ ఫిర్యాదు మేరకు శవపంచనామా జరిపి శవాన్ని పోస్టుమార్ట నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి పంపి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

నల్లబ్యాడ్జీలతో విద్యార్థుల నిరసన

ఆర్మూర్‌టౌన్, అక్టోబరు17(ఆంధ్రజ్యోతి), బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ విద్యార్థుల ఫీజు రియింబర్స్‌మెంట్‌ను విడుదల చేయాలని భారతీయ విద్యార్థి మోర్చా ఆధ్వర్యంలో గురువారం ఆర్మూర్ పట్టణంలో విద్యార్థులు నల్లబ్యాడ్జిలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా భారతీయ విద్యార్థి మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు బట్టు శ్రీధర్ మాట్లాడుతూ పది నెలలు గడిచిన రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు ఫీజు రియింబర్స్‌మెంట్‌ను విడుదల చేయలేదని, రాష్ట్రంలో అద్దె చెల్లించక మూత బడ్డ గురు కులాలు, మెస్ బిల్లులు రాక నీళ్ల చారుతో పూట గడుపుతున్న వసతిగృహ విద్యార్థులు, బిల్లులు రాక అప్పుల పాలైన వార్డెన్‌లు ఇలా చెప్పుకుంటూ పోతే రాష్ట్రంలో విద్యార్థులకు చదువు దూరం చేసే కుట్ర జరుగుతుందని, తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం తన వైఖరిని చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు అజయ్, నవీన్, ప్రణయ్, అనిల్, లావణ్య, దీక్షిత, దివ్య, రాణి, మేఘన మనిష, తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయ సంస్థ చైర్మన్‌కు భగవద్గీత అందజేత

భిక్కనూరు, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): గ్రంథాల సంస్థ చైర్మన్‌గా నియామక మైనా మండలంలోని రామేశ్వర్‌పల్లి గ్రామానికి చెందిన మద్ది చంద్రకాంత్ రెడ్డిని శ్రీ సాయి ఆడపిల్లల తండ్రుల క్లబ్ సభ్యులు గురు వారం భగవద్గీత, పుస్తకాలను అందజేసి సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు ప్రతిరోజు ఉదయం భగవద్గీతను పఠించాలని కోరారు. ఈ మేరకు చంద్రకాంత్ రెడ్డి మాట్లాడుతూ తనను సన్మానించేందుకు వచ్చే వారు శాలువాలు కాకుండా పుస్తకాలను, నోట్‌బుక్కులను తీసుకురావాలని కోరారు. భగవద్గీతను అందజేసిన క్లబ్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు పెటిక రమేష్, కొండల్, సూర్యం, ప్రవీణ్, రమేష్, పోతిరెడ్డి,రమేష్,రాంరెడ్డి,రాజిరెడ్డి, బాపురెడ్డిరాజేశ్వర్‌రెడ్డి, పాల్గొన్నారు.

డెంగీ జ్వరాలతో డిచ్‌పల్లి విలవిల

● రాంపూర్ లో ఇప్పటికే ఇద్దరు మృతి ● పది గ్రామాల్లో డెంగీ బాధితులు


డిచ్‌పల్లి బస్టాండ్ పక్కన అపరిశుభ్రత ఇలా..

డిచ్‌పల్లి, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): మండలంలోని రాంపూర్‌లో ఇప్పటికే డెంగీ జ్వరాలతో ఓ యువకుడు, యువతి మృతి చెందిన విషయం మరిచిపోకముందే మండలంలోని మరో 10 గ్రామాల్లో డెంగీ విజృంభిస్తోంది. ఇందుకు సంబంధించి వైద్యాధికారి సిబ్బంది, పంచాయతీ సిబ్బంది గానీ తూతూ మంత్రంగా సలహాలు సూచనలు ఇస్తూ చేతులు దులుపుకుంటున్నారు. నడిపల్లికి చెందిన కొందరు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. అలాగే యానంపల్లిలో అనిల్, బర్ధిపూర్ లో అంజలి, ధర్మారంలో రాగిని, ఘన్‌పూర్‌లో రోహన్, రాంపూర్‌లో నిహల్, గన్నారంలో అబ్దుల్ సోఫియన్‌లు డెంగీ బారిన పడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.



తాడ్వాయిలో పశువులకు గాలికుంటు నివారణ టీకా వేస్తున్న వైద్య సిబ్బంది

పశువుల ప్రాణాలు కాపాడరా..!?

- ప్రమాదకరంగా గాలికుంటు వ్యాధి • వ్యాధితీవ్రతతో ప్రాణం కోల్పోతున్న పశువులు
- వ్యాధి నివారణకు పశుసంవర్ధక శాఖ చర్యలు
- జిల్లాలోని అన్నిమండలాల్లో నెలరోజులపాటు నివారణ టీకాలు

కామారెడ్డిటౌన్, అక్టోబరు17(ఆంధ్రజ్యోతి): పశువుల్లో గాలికుంటు వ్యాధి అత్యంత ప్రమాదకరమైంది. ఇది సూక్ష్మక్రిములతోపాటు కలుషితనీరు, ఆహారం, వాయుకాలుష్యం ద్వారా పశువులకు వ్యాపిస్తోంది. ఈ వ్యాధి నివారణ కోసం జిల్లాలోని 25 మండలాల్లో పశుసంవర్థకశాఖ ఆధ్వర్యంలో పశువులకు టీకాలు వేస్తున్నారు. ఈనెల 15 నుంచి నెల రోజులపాటు ఈ టీకాలు కార్యక్రమం జిల్లాలో ముమ్మరంగా కొనసాగించనున్నారు. ప్రతీ ఆరునెలలకోకసారి జాతీయ పశువ్యాధి నియంత్రణ పథకం అమలులో భాగంగా మూగజీవాలకు టీకాలు వేస్తుంటారు. పశువులు జన్మించిన 3నెలల సమయం దాటిన ప్రతీ ఆవు, గేదెలకు టీకాలు వేయనున్నారు.

వ్యాధితో పశువుల ప్రాణాల మీదకు..

దేశవాళికంటే ఎక్కువగా సంకరజాతీ పశువుల్లో గాలికుంటు వ్యాధి తీవ్రత ఎక్కువగా ఉంటుందని పశుసంవర్థకశాఖ అధికారులు పేర్కొంటున్నారు. దేశవాళి పశువుల్లో ప్రాణనష్టం పెద్దగా లేకున్న వ్యాధి తీవ్రత అధికంగా ఉంటుంది. టీకాలు వేయించకుంటే ఊపిరితిత్తుల పనితీరుపై ప్రభావం పడి పశువులకు తీవ్రంగా రొప్పు రావడం, పని చేసే సామర్థ్యం తగ్గి పాల ఉత్పత్తి పడిపోతుంది. ఓ దశల్లో చిన్న పశువులు అధిక ఉష్ణోగ్రతలతో మృతిచెందే ప్రమాదం ఉంటుంది. వ్యాధిభారిన పడ్డాక వైద్యం చేయించడం కంటేముందు అప్రమత్తమై రైతులు పశువులకు టీకాలను వేయించాలని అధికారులు సూచిస్తున్నారు. జిల్లాలోని అన్ని పశుసంవర్థకశాఖ ఆధ్వర్యంలో గ్రామాల పరిధిలో ప్రతీ పశువుకు టీకాలు వేస్తున్నామని, రైతులు తప్పనిసరిగా టీకాలు వేయించాలని పేర్కొంటున్నారు. కొందరు రైతులు టీకాలు వేయించకుంటే ఏం అవుతుందనే భ్రమలో ఉంటున్నారని అలా చేయడంతో వ్యాధి భారిన పడిన పశువు మృత్యువుడికి చేరే అవకాశం ఉంటుందని సూచిస్తున్నారు.

గాలికుంటు వ్యాధి లక్షణాలు ఇలా..

గాలికుంటు వ్యాధి సోకిన పశువులు నడవలేకపోవడం, దుక్కిటెడ్లు పనులు చేసే సామర్థ్యాన్ని కోల్పోతాయి. 103 నుంచి 106 డిగ్రీల జ్వరం రావడం, నోటో,చిగుళ్లపై పొక్కులు వచ్చి మేత,నీరు తీసుకోలేవు. నోటి నుంచి చొంగకారడం,కాలు గెట్టెల్లో పుండ్లు పడి పురుగులు కనిపిస్తాయి. పాడిపశువుల్లో పాల దిగుబడి తగ్గుతుంది. దీనికి చికిత్స ఖర్చు ఎక్కువగా ఉంటుందని పశువైద్యులు పేర్కొంటున్నారు.జిల్లాలో నెలరోజుల పాటు చేపడుతున్న కార్యక్రమాన్ని ప్రతి పాడిరైతు ఉపయోగించుకోవాలని అంతేకాకుండా ప్రతీ ఆరునెలలకు ఒకసారి జాతీయ పశువ్యాధి నియంత్రణ పథకంలో భాగంగా చేపడుతున్న కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచిస్తున్నారు.



పోచారం ప్రధాన కాలువపై లింగంపల్లి కలాన్ వద్ద నిర్మాణం పూర్తయిన బ్రిడ్జి ఇదే..

బ్రిడ్జి పూర్తైంది.. గ్రామం మురిసింది!

- రూ.50.90 లక్షలతో బ్రిడ్జి నిర్మాణం • పోచారం ప్రధాన కాలువపై బ్రిడ్జి నిర్మాణం పూర్తి
- హర్షం వ్యక్తం చేస్తున్న లింగంపల్లి కలాన్ వాసులు

నాగిరెడ్డిపేట, అక్టోబరు17 (ఆంధ్రజ్యోతి): నాగిరెడ్డిపేట మండలంలోని లింగంపల్లి కలాన్ గ్రామం వద్ద పోచారం ప్రధాన కాలువపై చేపట్టిన బ్రిడ్జి నిర్మాణ పనులు పూర్తి కావడంతో గ్రామస్థుల ఎన్నో ఏళ్ల నాటి కల నెరవేరింది. లింగంపల్లి కలాన్ గ్రామస్థుల పంట పొలాలు గ్రామం పక్కన నుంచి ప్రవహించే పోచారం ప్రధాన కాలువ అవతలి వైపున ఉండటంతో ప్రతిరోజు గ్రామానికి చెందిన రైతులు, గ్రామస్తులు తమ పంట పొలాలకు వెళ్లేందుకు ఈ పోచారం ప్రధాన కాలువను దాటి వెళ్లాల్సి ఉండేది. లేదా బంజారా తండా గ్రామం నుంచి తిరిగి వెళ్లాల్సిన దుస్థితి ఉండేది. వర్షాకాలంలో రబీ సీజన్‌లోనూ పోచారం ప్రాజెక్టు ప్రధానకాలువ ద్వారా ఆయకట్టు నుంచి ప్రధాన కాలువ ద్వారా నీటి విడుదల జరగడంతో లింగంపల్లి కలాన్ గ్రామానికి చెందిన చాలా మంది రైతులు ప్రతీరోజు ప్రధాన కాలువ లోంచి నీటిలో ఈదుకుంటూ అవతలి ఒడ్డుకు వెళ్లేవారు. తిరిగి సాయంత్రం ప్రధాన కాలువ నుంచి ఈదుకుంటూ కాలువ దాటి ఒడ్డుకు చేరి తమ ఇళ్లకు వెళ్లేవారు. ప్రధాన కాలువ నీటిలోంచి ఈదుకుంటూ అవతలి ఒడ్డుకు వెళ్లే క్రమంలో గతంలో గ్రామానికి చెందిన ఇద్దరు, ముగ్గురు రైతులు నీటి ప్రవాహానికి కొట్టుకుపోయి మృతిచెందిన సంఘటనలు చోటు చేసుకుంటున్నాయని స్థానికులు తెలిపారు. దీంతో గ్రామం పక్కనే ఉన్న పోచారం ప్రధాన కాలువపైన బ్రిడ్జి నిర్మించాలని గత ఎన్నో సంవత్సరాలుగా లింగంపల్లి కలాన్ వాసులు ప్రభుత్వానికి, ఎమ్మెల్యేలకు, ప్రజా ప్రతినిధులకు, అధకారులకు ఎన్నోసార్లు మొర పెట్టుకున్నారు. ఎమ్మెల్యే, ఎంపీల ఎన్నికలప్పుడు గ్రామానికి వచ్చే ప్రజాప్రతినిధులు మందు గ్రామస్థులు పోచారం ప్రధాన కాలువపైన బ్రిడ్జి నిర్మించాలని మొర పెట్టుకునేవారు. ఎన్నికల్లో గెలిస్తే బ్రిడ్జిని నిర్మిస్తామని నాయకులు గ్రామస్తులకు హామీలిచ్చేవారు. ఎన్నికల్లో గెలిచాక ఈబ్రిడ్జి నిర్మాణం గుర్తించి పట్టించుకునే వారు కాదని స్థానికులు తెలిపారు. అయితే గత ఎల్లారెడ్డి మాజీఎమ్మెల్యేల జాజాల సురేందర్ బ్రిడ్జి నిర్మాణానికి నిధుల మంజూరీకి కృషిచేశారు. దీంతో గత కేసీ ఆర్ ప్రభుత్వం 50 లక్షల 90వేల రూపాయల వ్యయంతో లింగం పల్లి కలాన్ వద్ద పోచారం ప్రధాన కాలువపైన బ్రిడ్జిని మంజూరు చేసింది. 28 మే 2023న ఈ బ్రిడ్జి నిర్మాణానికి అప్పటి రాష్ట్ర ఆర్థికశాఖ మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు శంకుస్థాపన చేశారు. దీంతో సంబంధిత కాంట్రాక్టర్ బ్రిడ్జి నిర్మాణం పనులను వెంటనే చేపట్టారు. బ్రిడ్జి నిర్మాణం పనులను మొదటల్లో చురుగ్గా జరిపి ఆ తర్వాత కాంట్రాక్టర్ పనులను మధ్యలో కొంతకాలంగా అర్ధాంతరంగా నిలిపివేయగా, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తిరిగి బ్రిడ్జి నిర్మాణం పనులను చేపట్టి పూర్తి చేశారు.

• 'ఆంధ్రజ్యోతి' కథనంతో ఆగిన బ్రిడ్జి పనులు మొదలై..

లింగంపల్లి కలాన్ బ్రిడ్జి నిర్మాణం పనులు దిమ్మెల వరకు జరిగి నిర్మాణం పనులు కొన్నినెలల పాటు అర్థాంతరంగా నిలిచిపోవడంతో జూన్ 10, 2024న నిలిచిపోయిన లింగపల్లి కలాన్ బ్రిడ్జి నిర్మాణం పనులు శీర్షికతో 'ఆంధ్రజ్యోతి' వార్త కథనాన్ని ప్రచురించింది. ఈ వార్తకు నీటి పారుదల శాఖ ఉన్నతాధికారులకు వెంటనే స్పంది ంచారు. బ్రిడ్జి నిర్మాణం పనులను వెంటనే చేపట్టి త్వరగా పూర్తి చే యాలని సంబంధిత కాంట్రాక్టర్‌ను అధికారులు ఆదేశించడంతో కాంట్రాక్టర్ తిరిగి పనులను వెంటనే పునఃప్రారంభించారు. దిమ్మెల వరకు బ్రిడ్జి నిర్మాణం పనులు జరుగ్గా, స్లాబ్ పనులు, బ్రిడ్జికి ఇరువైపులా సైడ్ వాల్ నిర్మాణం తదితర పనులు మిగిలి ఉండట ంతో కాంట్రాక్టర్ బ్రిడ్జి నిర్మాణం పనులను వెంటనే చేపట్టి వేగవం తంగా పనులు జరిపి బ్రిడ్జి నిర్మాణం పనులు ఇటీవల పూర్తి చేశా రు. ప్రస్తుతం ఈ బ్రిడ్జి నిర్మాణం పనులు పూర్తయ్యాయి. బ్రిడ్జి నిర్మాణం పూర్తికావడంతో ఎన్నో ఏళ్ల నాటి తమ కల నెరవేరిందని స్థానికులు హర్షం వ్యక్తంచేస్తున్నారు.

• బ్రిడ్జికి త్వరగా ప్రారంభోత్సవం జరపాలి

లింగంపల్లి కలాన్ గ్రామం వద్ద పోచారం ప్రధాన కాలువపైన బ్రిడ్జి నిర్మాణం పనులు పూర్తి కావడంతో ఈ బ్రిడ్జిని స్థానిక ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్‌రావు వెంటనే ప్రారంభించాలని స్థానికులు కోరుతున్నారు. ప్రస్తుతం బ్రిడ్జి నిర్మాణం పూర్తికావడంతో గ్రామానికి చెందిన ప్రజలు, రైతులు బ్రిడ్జి మీదుగా పంట పొలాలకు రాకపోకలు సాగిస్తున్నారు. బ్రిడ్జి నిర్మాణం పూర్తి కావడం పట్ల స్థానికులు ఆనందం వ్యక్తంచేస్తున్నారు.

బ్రిడ్జి నిర్మాణంతో ఎంతో మేలు

• కోనేరు గారి కుమార్, తాజా మాజీ సర్పంచ్ లింగంపల్లి కలాన్



పోచారం ప్రధాన కాల్వపై బ్రిడ్జి నిర్మాణం జరగడంతో గ్రామానికి ఎంతో మేలు జరిగింది. బ్రిడ్జి నిర్మాణంతో గ్రామ ప్రధాన సమస్య తీరింది. బ్రిడ్జి మంజూరు కోసం గత ఎన్నో ఏళ్లుగా ప్రయత్నించాం. బ్రిడ్జి మంజూరై ప్రస్తుతం బ్రిడ్జి నిర్మాణం పూర్తవడంతో గ్రామస్థులందరికీ చాలా ఉపయోగం కలిగింది.

కాలువపై బ్రిడ్జి లేక చాలా ఇబ్బందులు పడ్డాం

• బంధంలా శాంతయ్య, రైతు, లింగంపల్లి కలాన్



పోచారం కాలువపై బ్రిడ్జి లేక చాలా ఇబ్బందులు పడ్డాం. కాలువ దాటాలంటేనే భయం వేసేది. పోచారం కాలువపై బ్రిడ్జి కట్టడంతో చాలా సంతోషంగా ఉంది. గ్రామస్థులందరి ఎన్నో ఏళ్ల సమస్య తీరింది. గ్రామ ప్రజలకు, రైతులకు పొలాలకు వెళ్లేందుకు ఎంతో సౌకర్యం కలిగింది.



బాన్సువాడ పట్టణంలో ప్రధాన రోడ్డుపై సంచరిస్తున్న కుక్కలు

బాన్సువాడ వీధుల్లో

కుక్కల బెడద తీరేదెన్నడో?

- ప్రధాన రోడ్లపై కాలనీలో నడవాలంటే జంకుతున్న జనం
- కుక్కల దాడుల్లో గాయాలపాలైన చిన్నారులు, పెద్దలు
- కుక్కల బెడద నియంత్రణకు పట్టించుకోని మున్సిపల్, గ్రామ పంచాయతీ అధికారులు
- అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజల డిమాండ్

బాన్సువాడ, అక్టోబరు17 (ఆంధ్రజ్యోతి): వీధికుక్కలు నిత్యం ఎక్కడో ఒకచోట ప్రజలపై దాడులు చేస్తూనే ఉన్నాయి. బాన్సువాడ డివిజన్‌లోని అన్నిమండలాల్లో కుక్కల బెడద తీవ్రంగా ఉందని ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. డివిజన్‌లోని జుక్కల్, మద్నూర్, బిచ్కుంద, పెద్ద కొడప్‌గల్, పిట్లం, నిజాంసాగర్, డోంగ్లి, బీర్కూర్, నసురుల్లాబాద్ మండలాలతోపాటు బాన్సువాడ మున్సిపల్ పరిధిలో ఎక్కడచూసినా గుంపులుగా కుక్కలు కన్పిస్తున్నాయని ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. బాన్సువాడ మున్సిపల్ పరిధిలోని 19వ వార్డుల్లో ప్రధాన రహదారుల పై ప్రభుత్వ కార్యాలయాల వద్ద ప్రజలు నడవాలన్నా, చిన్నారులు పాఠశాలలకు వెళ్లాలన్నా ఇంటికి వెళ్లాలన్నా కుక్కలు దాడులు చేయడంతో చిన్నారులు ప్రజలు గాయాలపాలై ఆసుపత్రుల పాలవుతున్నారు. ఎక్కడ చూసినా కుక్కల బెడదతో ప్రజలు భయం భయంతో జంకుతున్నారు. ఇప్పటికే పలువురు చిన్నారులు, ప్రజలు కుక్కల దాడిలో గాయాలపాలై ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటివద్ద ఉన్నారు. ఇంటినుంచి బయటకు వెళ్లాలన్న ఇతరాత్ర పనుల నిమిత్తం బయటకు వెళ్లాలన్న కుక్కల బెడదతో భయభ్రాంతులకు గురవుతున్నారు. కుక్కల నివారణకు మున్సిపల్ అధికారులు మాత్రం పట్టించుకున్న పాపానపోలేదు. ప్రజలు కాలనీవాసులు మున్సిపల్ అధికారులకు సిబ్బందికి, కుక్కల బెడదల నివారించాలని ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకున్న పాపాన పోలేదు. అంతేకాకుండా ప్రజలు సమస్యల పట్ల మున్సిపల్ అధికారులు పట్టిం చుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. మున్సిపల్ పరిధిలో కుక్కల బెడద నివారించాలని మున్సిపల్ అధికారులను ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. రాత్రివేళల్లో ఇంటి నుంచి బయటకు వెళ్లాలన్నా.. పాఠశాల నుంచి ఇంటికి వెళ్లాలన్న చిన్నారులపై కుక్కలు విరుచుకుపడుతున్నాయని, కుక్కల నివారణకు చర్యలు తీసుకోవాలని డిమాండ్‌చేస్తున్నారు. ఇలా ఉంటే బాన్సువాడ డివిజన్ పరిధిలోని గ్రామాల్లో కూడా కుక్కల బెడద తీవ్రంగా ఉందని ప్రజలు ఆరోపిస్తున్నారు. గ్రామపంచాయతీ పరిధిలో ఎక్కడ చూసినా కుక్కలు స్వైరవిహారం చేస్తున్నాయని చిన్నారులపై, మహిళలపై, పెద్దలపై దాడులు చేపడుతున్నాయని వాటి నివారణకు చర్యలు తీసుకోవాలని జీపీ సిబ్బందిని ప్రజలు కోరుతున్నారు.



గుంపులుగా స్వైరవిహారం చేస్తున్న వీధి కుక్కలు

పల్లెల్లో విచ్చలవిడిగా బెల్ట్‌షాపులు!

- మద్యానికి బానిసవుతున్న యువత • పేద కుటుంబాలు విచ్ఛిన్నం
- మామూళ్ల మత్తులో అధికారులు • బెల్టుషాపులపై అధికారులు కొరడా ఝుళిపించేనా?

బాన్సువాడ, అక్టోబరు17 (ఆంధ్రజ్యోతి): పల్లెల్లో విచ్చలవిడిగా బెల్టుషాపులు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి. ఈ మద్యానికి బానిసలైన పేద కుటుంబాలు విచ్ఛిన్నమై రోడ్డున పడుతున్నాయి. యువత మద్యానికి బానిసై తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటోంది. కొంతమంది యువత మద్యం తాగి వాహనాలు నడుపుతూ రోడ్డు ప్రమాదాల పాలవుతున్న ఘటనలు రోజురోజుకు పెరుగుతున్నాయి. బెల్టుషాపులు విచ్చలవిడగా వెలుస్తున్నా ఎక్సైజ్ శాఖ అధికారులు పట్టించుకోవడం లేదని, మామూళ్ల మత్తుల్లో ఉంటున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. బెల్టు షాపులు నిర్వహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు చెప్పినప్పటికీ గ్రామాలలో మాత్రం సంబంధిత అధికారుల కనుసన్నల్లో బెల్టు షాపులు పుట్టగొడుగులు పుట్టుక వస్తూ విచ్చలవిడిగా నడుస్తున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. కొన్ని గ్రామాలలో మాత్రం మద్యం విక్రయించడానికి వేలం పాటలు నిర్వహిస్తున్నారు. వేలం పాటను దక్కించుకోవడానికి ఏకంగా లక్షలు వెచ్చించి వేలం పాటను దక్కించుకుంటున్నారు. బాన్సువాడ నియోజకవర్గంలోని ఆయా తండాలలో గ్రామాలలో మద్యాన్ని విచ్చలవిడిగా అధిక ధరలకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. మండల కేంద్రానికి ఒక్క వైన్ షాపు ఉంటే మండల పరిధిలోని గ్రామాలలో మాత్రం గ్రామానికి ఐదు బెల్టుషాపుల చొప్పున ఉంటున్నాయి. వాటిలో ఒక్క మద్యం సీసాపైన 30 రూపాయలు అదనంగా తీసుకుంటూ సొమ్ము చేసుకుంటున్నారు. ఈ విషయంలో ఎక్సైజ్ అధకారుల కనుసన్నలోల జరుగుతుందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి బెల్టు షాపులపై చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



మత్తు చిత్తు



21 నుంచి పోలీస్ సంస్మరణ వారోత్సవాలు

నిజామాబాద్అర్బన్, అక్టోబరు17 (ఆంధ్రజ్యోతి): పోలీస్ సిబ్బంది విధినిర్వహణలో తమ ప్రాణాలను త్యాగం చేశారని, వారిని స్మరించుకునేందుకు రాష్ట్ర డీజీపీ ఆదేశాల మేరకు ఈనెల 21 నుంచి 31 వరకు నిజామాబాద్ కమిషనరేట్ పరిధిలో పోలీసు సంస్మరణ వారోత్సవాలు నిర్వహించనున్నట్లు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ సింగెనెవార్ తెలిపారు. జిల్లాలోని నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజనల్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో అమర వీరుల దినోత్సవం, క్యాండిల్ ర్యాలీలు, ద్విచక్ర వాహనాలతో ర్యాలీలు, వ్యాసరచన పోటీలు, ఫోటోగ్రాఫీ, షార్ట్‌ఫిల్మ్ పోటీలు, ఉచిత రక్తదాన శిబిరం కార్యక్రమాలు, జాతీయ ఐక్యత దినోత్సవం, పోలీస్ కళాబృందం మరియు పోలీ స్ బ్యాండ్ ద్వారా రద్దీ ప్రాంతాల్లో కార్యక్రమాల నిర్వహణ, అన్ని థియేటర్లలో స్లైడ్స్ ద్వారా ప్రచారం నిర్వహిస్తామన్నారు.

నిబంధనలు తూచా పాటించాలి

ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా విగ్రహాలను ప్రతీష్ఠించరాదని ముఖ్యంగా జనం రద్దీగా ఉండే ప్రాంతాలు, పార్కులు, ఐలాండ్, ప్రభుత్వ భవనాలు లాంటి చోట విగ్రహాలను ఏర్పాటు చేయరాదని విగ్రహాల ఏర్పాటుకు కలెక్టర్ ఆధ్వర్యంలో కమిటీ యొక్క అనుమతులు తీసుకోవాలని సీపీ కల్మేశ్వర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎక్కువ శబ్దంతో డీజేలను ఏర్పాటు చేయరాదని ఇలా చేయడం వల్ల దీర్ఘకాలంగా అనారోగ్యంతో బాధపడే వృద్ధులు, పిల్లలు, మహిళలు ఇబ్బందిపడే అవకాశం ఉందన్నారు. రెసిడెన్షియల్ స్థలంలో, కమర్షియల్ స్థలాల్లో రాత్రి సమయాల్లో 55 డేసిబెల్స్ సౌండ్ మాత్రమే వాడాలని రాత్రి 10గంటల నుంచి ఉదయం 6గంటల వరకు డీజే సౌండ్ పూర్తిగా నిషేదం ఉందని పోలీసుల అనుమతి తీసుకోవాలన్నారు. ఊరేగింపులు, బహిరంగ సభల్లో పరిమితులకు మించి డీజే సౌండ్ సిస్టమ్‌లు నిషేదించడం జరిగిందన్నారు. సభలు, సమావేశాలు జనసంచార ప్రదేశాల్లో లౌడ్ స్పీకర్లు పెట్టాలని భావిస్తే ముందస్తు అనుమతులు తీసుకోవాలన్నారు. 500 మందితో కూడిన సమావేశాలు లేదా సభలు నిర్వహిస్తే సంబంధిత అసిస్టెంట్ పోలీస్ కమీషనర్, 500ల మందికంటే ఎ క్కువ జనాలతో కూడిన కార్యక్రమానికి 72గంటల ముందు సీపీ అనుమతి తీసుకోవాలన్నారు. జిల్లాలో నకిలీ గల్ఫ్ ఏజెంట్లు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని పాస్‌పోర్టు, వీసా, రవాణా, టూరిస్ట్ తదితర సేవలు కల్పిస్తామని మాయమాటలు చెప్పి మోసం చేస్తున్నారని కావున ప్రజలు గల్ఫ్ ఏజెంట్లకు ఇళ్లు అద్దెకు ఇచ్చేముందు జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. నిజామాబాద్ జిల్లాలో ఏ (పెద్దలు) సర్టిఫికెట్ పొందిన సినిమాలను మైనర్లు చూడటానికి థియేటర్లలో అనుమతించరాదన్నారు. పైన తెలిపిన నిబంధనలను ఎవరైనా అతిక్రమిస్తే సంబంధిత చట్టాల ప్రకారం నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని అన్ని పోలీస్‌స్టేషన్ ఎస్‌హెచ్‌వోలు, ఎస్సైలు చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు.

పోలీసు కమిషనర్ కల్మేశ్వర్ సింగనెవార్

'యూనివర్సిటీలకు రెగ్యూలర్ వీసీలను నియమించాలి'

నిజామాబాద్ అర్బన్, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే యూనివర్సిటీలకు రెగ్యూలర్ వీసీలను నియమించాలని ఏఐఎస్‌ఎఫ్ నాయకులు రఘురాం, రెహమాన్ డిమాండ్‌చేశారు. గురువారం జిల్లాకేంద్రంలోని ఏఐఎస్‌ఎఫ్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడారు. ఐఏఎస్ అధికారులు ఇన్‌చార్జి వీసీలుగా ఉండటంతో యూనివర్సిటీలు నిర్వీర్యమయ్యాయని కాంగ్రెస్ ప్రభుత్వం వీసీలను నియమించడంలో అలసత్వం వహించకుండా రెగ్యూలర్ వీసీలను నియమించాలన్నారు. ఎన్నికల సందర్భంగా విశ్వవిద్యాలయాలకు రెగ్యూలర్ వీసీలను నియమిస్తామని, యూనివర్సిటీల అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని చెప్పిన ప్రభుత్వం ఇప్పుడు వాటిని విస్మరించడం సరికాదన్నారు. యూనివర్సిటీలలో ఖాళీగా ఉన్న టీచింగ్, నాన్‌టీచింగ్ పోస్టులను భర్తీ చేయాలన్నారు.

THE NIZAMABAD DISTRICT COOPERATIVE CENTRAL BANK LTD., Head Office : NIZAMABAD (REG.NO.21494)

NDCCB

Tender Notice No.02/NDCCB/NIZAMABAD/Tender Notice/2024-25, Dated.17.10.2024

Bids are invited in the e-procurement platform from the eligible contractors for the following work in The Nizamabad District Cooperative Central Bank. Ltd, the schedules will be available in website https://tender.telangana.gov.in from 18.10.2024 to 20.10.2024 up to 3.30 PM and will be available for 3days from the date of publishing and Technical bid will be opened on 21.10.2024 at 12:00 PM and Financial bid will be opened on 22.10.2024 at 12:00 PM.

Sl. No.	Tender Notice No.&Date	No of Call	Name of the work	Approx Est.Cost in Rs. Lakhs	Officers Concnerned	Contact. No.	Grant
1	2	3	4	5	6	7	8
	e-procurement Notice No.02/NDCCB/ NIZAMABAD/Tender Notice/2024-25, Dated. 17.10.2024	1st Call	Construction of NDCCB Bank New branch Building At Yellareddy(v) &(M), Kamareddy Dist.	Rs.30.00	Asst General Manager Bheem Rao, NDCC Bank LTD	1)Ph.No.: 7730059111 2) Ph.No: 9848420043	NDCCB/NIZAMABAD

Further details can be obtained from e-procurement market place on https://tender.telangana.gov.in.

Note: 1. If the Office happens to be closed on the dates specified above the respective activity will be performed at the designated time on the next working day without any notification. . Any reason the Chief Executive Office of N.D.C.C.Bank LTD will have the right and power to cancel the tender.

Sd/-
Chief Executive Officer
Nizamabad DCC Bank Ltd



దేవునిపల్లిలో ప్రార్థన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

ప్రతీ ఉపాధ్యాయుడు సమయపాలన పాటించాలి

- ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి

కామారెడ్డిటౌన్, అక్టోబరు 17(ఆంధ్రజ్యోతి): కామారెడ్డి మండలంలోని దేవునిపల్లి, ఉగ్రవాయి ప్రభుత్వ పాఠశాలలను గురువారం ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి ఆకస్మిక తనిఖీ చేపట్టారు. దేవునిపల్లిలో ఉదయం విద్యార్థుల ప్రార్థన కార్యక్రమంలో పాల్గొని ఉపాధ్యాయులు ఏ సమయానికి వస్తున్నారనేది గమనించారు. అనంతరం ఉపాధ్యాయుల హాజరుశాతం పరిశీలించారు. అదేవిధంగా ఉగ్రవాయి ప్రభుత్వ పాఠశాలను సైతం పరిశీలించారు. ప్రతి ఉపాధ్యాయుడు సమయపాలన పాటించాలని విద్యార్థులకు మంచి బోధన అందేలా చూడాలని సూచించారు.

మాచారెడ్డి పీహెచ్‌సీని తనిఖీ చేసిన ఎమ్మెల్యే

మాచారెడ్డి,అక్టోబరు 17(ఆంధ్రజ్యోతి): మాచారెడ్డి ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని గురువారం ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి ఆకస్మీకంగా తనిఖీ చేశారు. ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో రోజు ఎంతమందికి వైద్యపరీక్షలు నిర్వహిస్తున్నారని మందులు సరాఫరా సరిగా ఉన్నాయా లేదా పీహెచ్‌సీలో డెలివరి చేస్తున్నారా లేదా అని ఆరాతీశారు. వైద్యులు,సిబ్బంది సమయపాలనపాటిస్తున్నారా లేదా అని రిజిస్టర్‌లు తనిఖీ చేశారు. ప్రజల పట్ల రోగుల పట్ల ఎవరు నిర్లక్ష్యం వహించిన సహించేది లేదని తెలిపారు.

విద్యార్థి ప్రీతం కుటుంబానికి అండగా ఉంటాం

- టీయూ సౌత్ క్యాంపస్ రిజిస్ట్రార్ యాదగిరి
- మృతి చెందిన విద్యార్థి కుటుంబానికి చెక్కు అందజేత



మృతుడి కుటుంబానికి చెక్కు అందజేస్తున్న రిజిస్ట్రార్ యాదగిరి

భిక్కనూరు, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): ఇటీవల కామారెడ్డి జిల్లా కేంద్రంలో జరిగిన రోడ్డుప్రమాదంలో మృతిచెందిన భిక్కనూరు మండలంలోని బీటీఎస్ చౌరస్తాలో గల తెలంగాణ యూనివర్సిటీ సౌత్ క్యాంపస్ విద్యార్థి ప్రీతమ్ కుటుంబానికి తెలంగాణ యూనివర్సిటీ అండగా ఉంటుందని యూనివర్సిటీ రిజిస్ట్రార్ యాదగిరి అన్నారు. గురువారం సౌత్ క్యాంపస్ అధ్యాపకులు, విద్యార్థులు సేకరించిన విరాళాలు రూ.లక్షా13వేల చెక్కును మృతుడు ప్రీతమ్ కుటుంబానికి రిజిస్ట్రార్ అందజేశారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ మాట్లాడుతూ విద్యార్థి ప్రీతమ్ మరణం ఆయన కుటుంబానికి తీరని లోటన్నారు. ప్రీతమ్ కుటుంబానికి వీలైనా రీతీలో తామంతా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అనంతరం విద్యార్థి కుటుంబానికి అధ్యాపకులు, విద్యార్థులు విరాళాలను సేకరించి ఇవ్వడం అభి నందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సౌత్‌క్యాంపస్ ప్రిన్సిపాల్ సుధాకర్‌గౌడ్, వార్డెన్‌లు యాలాద్రి, సునీత, అధ్యాపకులు చంద్రశేఖర్, మోహన్‌బాబు, అంజయ్య, హరిత, ప్రతిజ్ఞ, నాగరాజు, నారాయణ, రమాదేవి, నర్సయ్య, ఇంద్రకరణ్, పోతన్న, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

టీయూ సౌత్‌క్యాంపస్‌లో అధ్యాపకుల నిరసన

భిక్కనూరు, అక్టోబరు 17(ఆంధ్రజ్యోతి): భిక్కనూరు మండలంలోని బీటీఎస్ చౌరస్తాలో గల తెలంగాణ యూని వర్సిటీ సౌత్‌క్యాంపస్‌లో రెగ్యూలర్ అధ్యాపకులు గురువారం పదోన్నతుల్లో జాప్యాన్ని నిరసిస్తూ నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఆరు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న కేరీర్ అడ్వాన్స్‌మెంట్ స్కీంలలో భాగంగా తమకు పదోన్నతులు లభించాల్సి ఉండగా అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఇప్పటివరకు పదోన్నతుల పొందలేకపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తమకు పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం ప్రిన్సిపాల్ సుధాకర్‌గౌడ్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు మోహన్‌బాబు, అంజయ్య, నాగరాజు, హరిత, ప్రతిజ్ఞ, తదితరులు పాల్గొన్నారు.

జుక్కల్ వ్యవసాయాధికారిగా మహేశ్వరి



పెద్ద కొడప్‌గల్, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి) జుక్కల్ మండల వ్యవ సాయాధికారిగా గురువారం మహేశ్వరి బాధ్యతలు చేపట్టారు. కామారెడ్డి జిల్లాలో వ్యవసాయ శాఖలో ఖాళీగా ఉన్న పోస్టులను ప్రభుత్వం ఇటీవలే భర్తీ చేశారు. ఇందులో భాగంగానే జుక్కల్ వ్యవసాయాధికారిగా మహేశ్వరి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ జుక్కల్ మండలంలోని రైతులకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండి సేవలు అందజేస్తానని తెలిపారు. మండలంలో వ్యవసాయం అభివృద్ధి అయ్యేందుకు తనవంతు కృషి చేస్తానని తెలిపారు.

అంబేద్కర్ యువజన సంఘం పట్టణ కమిటీ ఎన్నిక

ఎల్లారెడ్డి, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి) : ఎల్లారెడ్డి అంబేద్కర్ యువజన సంఘం పట్టణ కమిటీని గురువారం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బిట్ల సురేందర్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. పట్టణ అధ్యక్షులుగా ఎర్రోళ్ళ ఏల్లు బాబు, ఉపాధ్యక్షులుగా కృష్ణ, అంజయ్య, కార్యదర్శిగా రాజు, సంయుక్త కార్యదర్శి దేవకుమార్, గంగారాం, ప్రశాంత్, ముఖ్య సలహాదారులుగా సుదర్శన్‌లను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కమిటీ అధ్యక్షుడు మర్లు సాయిబాబా పాల్గొన్నారు.

CLASSIFIEDS

సవరణ

తేది 16.10.2024న ప్రచురితమైన SHRIRAM FINANCE LIMTED, KAMAREDDY BRANCH ప్రకటనలో AMUDA NAGARAJU S/O ABBAIAH అని పొరపాటున ప్రచురితమైనది. తండ్రిపేరు S/O BALAIAH అని గమనించగలరు. మిగతా వివరాలు యదాతదం.

AJZ

CHANGE OF NAME

I, AMRUTLAL RAMJI KATARIA(OLD NAME), R/O. H.NO. 6-2-150, NEAR RAM MANDIR, SUBASHNAGAR, NIZAMABAD, TS. I HAVE CHANGED MY NAME AS AMRUTLAL KATARIA (NEW NAME).

AJZ

CHANGE OF NAME

I, ARSHAD ALI (OLD NAME), H.NO.7-3-157, SARAD MAHAL, (DIST) NIRMAL, T.G. HAVE CHANGED MY NAME ASMOHAMMED ARSHAD ALI S/O MOHAMMED INAYATH ALI (NEW NAME)

AJZ

Classifieds
మీ అభిమాన ఆంధ్రజ్యోతి దినపత్రిక కల్పిస్తోంది ఒక చక్కటి అవకాశం
ప్రతి రోజూ... క్లాసిఫైడ్స్

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి

-: సంప్రదించవల్సిన నెంబరు :-
కామారెడ్డి : 9985411453

కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి

- ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాస్‌రెడ్డి



బీర్కూర్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పోచారం



లింగంపల్లిలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభిస్తున్న ఏవో ప్రజాపతి



దోమకొండలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న చైర్మన్ నాగరాజ్‌రెడ్డి

బీర్కూర్, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలోనే రైతులు తమ ధాన్యాన్ని విక్రయించి ప్రభుత్వ మద్దతు ధరను పొందాలని బాన్సువాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాస్‌రెడ్డి అన్నదాతలకు సూచించారు. గురువారం బీర్కూర్, బరంగేడ్గి గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాల్‌రాజ్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పోచారం మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం ఎంతగానో కృషి చేస్తుందన్నారు. రైతులు ఆర్థికంగా అభివృద్ధి సాధించేందు కోసం సీఎం రేవంత్‌రెడ్డి పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతున్నారని అన్నారు. ప్రతిపక్ష పార్టీలు రైతులను తప్పుదోవ పట్టించేందుకు కుట్ర పన్నుతున్నామని వారి మాటలను నమ్మ వద్దన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా రైతు రుణమాఫీ జరిగిందన్నారు. రైతులకు ఏక కాలంలో రెండు లక్షల రుణమాఫీని చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనన్నారు. కొంత మంది రైతులకు కొన్ని సాంకేతిక కారణాల వల్ల మాఫీ కాలేదని, వారందరికీ త్వరలో మాఫీ చేస్తామని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేర్చేందుకు కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో విండో చైర్మన్ గాంధీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు శశికాంత్, శంకర్, కృష్ణారెడ్డి, రఘు తదితరులు పాల్గొన్నారు.

సదాశివనగర్: గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి ప్రజాపతి అన్నారు. గురువారం మండలంలోని లింగంపల్లిలో రిలియన్స్ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం సూచించిన ప్రకారం 2320 మద్దతు ధర కోసం రైతులు 17శాతం తేమ ఉండేవరకు ఆ రబెట్టుకుని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి నిర్వహకులకు సహకరించాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు అకాల వర్షాలకు రైతులకు ధాన్యం తడవకుండా సరిపడా టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉంచాలని తెలిపారు. ఎండ నుంచి రైతులు ఉప శమనం పొందడానికి షామియానాతో పాటు త్రాగడానికి మంచినీరు ఏర్పాటు చేయాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో తూకంలో ఎలాంటి మోసాలు జరిగిన చర్యలు చేపడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు లు బలవంతరావు, రమేష్‌రావు, చందర్‌రావు, మాజీ సర్పంచ్ చిన్నసాయిలు,మాజీ ఉపసర్పంచ్ దామోదర్ రావు, భాస్కర్‌రావు పాల్గొన్నారు.

పెద్దకొడప్‌గల్: రైతులు ఖరీప్ సీజన్‌లో తాము పండించిన వరి పంటను అమ్ముకునేందుకు వీలుగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్నట్లు చిన్న కొడప్‌గల్ సహకార సంఘం అధ్యక్షులు నాగిరెడ్డి పేర్కొన్నారు. గురువారం మండలంలోని కాటేపల్లి గ్రామంలో చిన్న కొడప్‌గల్ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం వైస్ చైర్మన్ గంగాగౌడ్, ఏఈవో రూప, సహకార సంఘం కార్యదర్శి హన్మా గౌడ్, కాంగ్రెస్ నాయకులు వెంకట్ రెడ్డి, సాయిరెడ్డి, మల్లప్ప పటేల్, మొగులా గౌడ్, చాంద్‌పాష, పెంటన్న పాల్గొన్నారు.

దోమకొండ: మండలంలోని 6 గ్రామాల్లో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం ప్రారంభించినట్లు విండో చైర్మన్ నాగరాజ్‌రెడ్డి, సీఈవో బాల్‌రెడ్డి తెలిపారు. విండో పరిధిలోని గొట్టిముక్కుల, సంగమేశ్వర్, లింగుపల్లి, అంచనూర్, మాందాపూర్, దోమకొండ గ్రామాల్లో సెంటర్లను ప్రారంభించామన్నారు.

నసురుల్లాబాద్: రైతులు తాము పండించిన పంటను ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలోనే విక్రయించాలని దుర్కి సొసైటీ చైర్మన్ శ్రీనివాస్ యాదవ్ అన్నారు. గురువారం మండలంలోని దుర్కి గ్రామ సొసైటీ ఆధ్వర్యంలో వరి ధాన్యంకొనుగోలు కేంద్రాన్ని ఆయన రైతులతో, అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తాము పండించిన పంటను ఏ గ్రేడ్ ధాన్యాన్ని 2320, బి గ్రేడ్ ధాన్యాన్ని 2300 ప్రభుత్వం కేటాయించిన ధరను వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో కొనుగోలు చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ బావయ్య అసిస్టెంట్ రిజిష్టర్ కవిత, ఎంఈవో సాయి, సుమన్, మానిటరింగ్ ఆఫీసర్ నరసింహులు, డైరెక్టర్లు మిద్దెల రాములు, జింక రంగారాం, దివిటి రాజు, నాయకులు నారాగౌడ్, గొడుగు శంకర్ పాల్గొన్నారు.

నిజాంసాగర్: నిజాంసాగర్ ఉమ్మడి మండలం మహ్మద్‌నగర్ మండలం గున్కుల్ సొసైటీ ఆధ్వ ర్యంలో మహ్మద్‌నగర్ గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సొసైటీ చైర్మన్ వాజీద్ అలీ ప్రారంభించారు. రైతులు కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మల్లయ్య గారి ఆకాష్, సీఈవో రాములు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోట రాజు, కాశయ్య, గంగాగౌడ్, రామాగౌడ్, గూడెపు భూమయ్య, మోతే జనార్ధన్‌గౌడ్, మొత్రే సాయిలు, వడ్ల సాయిలు, వెంకటరాములు, సంగమేష్, సొసైటీ యాజమాన్యం, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

అచ్చంపేటలో

నిజాంసాగర్: నిజాంసాగర్ మండల కేం ద్రంలో అచ్చంపేట సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పా టు చేసిన కొనుగోలు కేంద్రాన్ని గురువారం నిజాంసాగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నరసింహారెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో తహసీల్దార్ భిక్షపతి, నాయకులు తదితరులున్నారు.

బిచ్కుంద : మండలంలోని పతలాపూర్, బిచ్కుంద, ఖత్‌గావ్, పుల్కల్ తదితర గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయా సొసైటీల చైర్మన్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు పండించిన వరికి ఏ గ్రేడ్ వడ్ల రకానికి రూ. 2320, బీగ్రేడ్‌కు రూ.2300 చొప్పున సొసైటిల ద్వారా కొనుగోలుచేస్తున్న ట్లు తెలిపారు. ప్రతీ రైతు కొనుగోలు కేంద్రాలను సద్వినియో గం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బిచ్కుంద సొసైటీ చైర్మ న్ బాలు, పుల్కల్ సొసైటీ చైర్మన్ రామ కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తాం

- ఎల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సాయిబాబా



లింగంపేటలో వర్షానికి తడిసిన ధాన్యం

ఎల్లారెడ్డి/లింగంపేట, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి) : వర్షానికి తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ఎమ్మెల్యే మదన్ మోహన్‌రావు అధికారులకు ఆదేశించారని ఎల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కురుమ సాయిబాబా గురువారం తెలిపారు. జిల్లాలో ఎల్లారెడ్డి, లింగం పేట తదితర మండలాల్లో బుధవారం రాత్రి, గురువారం తెల్లవారు జామున వర్షం కురిసింది. ఈ వర్షానికి కొనుగోలు కేంద్రాలకు తెచ్చిన ధాన్యం పూర్తిగా తడిసి పోయింది. దీంతో రైతులు ఆవేదన చెందడంతో ఎల్లారెడ్డి ఎమ్మెల్యే తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని అధికారులను ఆదేశించడంతో రైతులకు భరోసా కల్పించినట్టయింది. కొనుగోలు కేంద్రాల వద్ద సౌకర్యాలు కల్పించాలని రైతులు కోరుతున్నారు.

ఇందిరమ్మ కమిటీల్లో మున్సిపల్ అధికారుల ఇష్టారాజ్యం

- వార్డుకు సంబంధం లేని వ్యక్తులను కమిటీల్లో చేర్చారన్న కౌన్సిలర్‌లు
- కమిషనర్‌తో వాగ్వాదానికి దిగిన బీఆర్‌ఎస్ కౌన్సిలర్‌లు



కమిషనర్‌ను నిలదీస్తున్న బీఆర్‌ఎస్ కౌన్సిలర్‌లు

కామారెడ్డిటౌన్, అక్టోబరు 17(ఆంధ్రజ్యోతి): ఇందిరమ్మ కమిటీల ఏర్పాటులో మున్సిపల్ అధికారులు ఇష్టారీతిన వ్యవహరిస్తున్నారని బీఆర్‌ఎస్ కౌన్సిలర్‌లు అన్నారు. గురువారం మున్సిపల్ కమిషనర్ సుజాతతో ఇందిరమ్మ కమిటిలలో తాము ఇచ్చిన పేర్లను కాకుండా అసలు వార్డుకు సంబంధం లేని వ్యక్తుల పేర్లు, అధికార పార్టీకి చెందిన వారి పేర్లు ఏ విధంగా చేర్చుతారని వాగ్వాదానికి దిగారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపల్ కార్యాలయం నుంచి కౌన్సిలర్ చైర్మన్‌గా, మహిళా సంఘాల నుంచి ఇద్దరిని, ఎస్సీ, ఎస్టీ, బీసీలనుంచి మరికొందరితో కూడిన పేర్లను ఇవ్వాలని చెప్పడంతో తాము పార్టీలకు సంబంధం లేకుండా లీస్టు తయారుచేసుకుని వచ్చి మున్సిపల్ అధికారులకు అందించామని తెలిపారు. కాని ఆ లిస్టును మార్చి అధికారులు తమకు నచ్చిన వారి పేర్లను చేర్చారని, కొన్ని వార్డులలో అధికారపార్టీకి చెందిన వారి పేర్లు చేర్చారని అన్నారు. అధికార పార్టీలో కొనసాగుతున్న కౌన్సిలర్‌లు ఇచ్చిన పేర్లను ఎందుకు మార్చలేదని కేవలం ప్రతిపక్ష పార్టీలకు చెందిన కౌన్సిలర్‌లు ఇచ్చిన పేర్లను మార్చడంలోనే అధికారులు అధికారపార్టీకి వత్తాసు పలుకుతున్నారో అర్థం చేసుకోవచ్చని అన్నారు. కమీషనర్‌ను కమిటిలపై ప్రశ్నిస్తే ఇంచార్జ్ మినిస్టర్ ఆదేశాల ప్రకారం చేశామని చెబుతున్నారని ఇంచార్జ్ మినిస్టర్ ఎప్పుడు మా వార్డులకు వచ్చి పేర్లను ఎంపిక చేశారని అన్నారు. మరి మున్సిపల్ రూ.30 కోట్ల వరకు లోటు బడ్జెట్‌లో ఉందని వార్డులలో సమస్యలు ఉన్నాయని బడ్జెట్‌లేక ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయని వాటికి నిధులు ఎందుకు కేటాయించేందుకు మినిస్టర్ ముందుకు రావడం లేదని అన్నారు. మున్సిపల్ అధికారులు ప్ర భుత్వ సేవకుల అధికార పార్టీకి సేవకులా అని ప్రశ్నిస్తున్నామని అన్నారు. అధికార పార్టీకి చెందిన కమిటిలా లేదంటే ప్రభుత్వ పథకాల కమిటిలా జిల్లా ఉన్నతాధికారులే సమాధానం ఇవ్వాలని అన్నారు. అనంతరం కలెక్టర్‌ను కలిసి మున్సిపల్ అధికారుల పనితీరుపై ఫిర్యాదు చేసేందుకు వెళ్లారు.ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ కౌన్సిలర్‌లు హాఫీజ్, నజీరొద్దిన్, అంజల్‌రెడ్డి, పిట్ల వేణు, భాస్కర్‌గౌడ్, గెరిగంటి లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

ఘనంగా కళాఉత్సవ్ కార్యక్రమం

కామారెడ్డిటౌన్,అక్టోబరు 17(అంధ్రజ్యోతి): సమగ్రశిక్ష ఆధ్వర్యంలో జిల్లా స్థాయి కళా ఉత్సవ్ కార్యక్రమాన్ని గురువారం శాంతినికేతన్ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. జిల్లాలోని వివిధ పాఠశాలకు చెందిన సుమారు 120 మంది విద్యార్థినిలు ఈ పోటిలలో తమ ప్రతిభను కనభరిచారు. విద్యార్థులు చదువులో నేకాకుండా సాంస్కృతిక కళారంగాలలో తమ ప్రతిభను ఉపాధ్యాయులు వారిని ప్రోత్సహించి వారిలో అంతర్గతంగా ఉన్న సృజనాత్మకత శక్తిని వెలికి తీసుకురావాలని డీఈవో రాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ మానటరింగ్ అధికారి వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

ఉమ్మడి మద్నూర్ మండలంలో

45 ఉపాధ్యాయ పోస్టుల భర్తీ

మద్నూర్, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): విద్యాపరంగా వెనుకబడిన ఉన్న ఉమ్మడి మద్నూర్ మండలానికి ప్రభుత్వం 45 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసింది. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం డీఎస్సీ-2024 నిర్వహించగా అందులో ఎంపికైన ఉపాధ్యాయులను ఉమ్మడి మద్నూర్ మండలంలోని ఆయా గ్రామాలకు పంపించారు. వారు బుధవారం మండల విద్యాశాఖ కార్యాలయంలో తమ పోస్టింగ్ పత్రాలను అందజేశారు. మద్నూర్ మండలంలో ఎస్‌జీటీ 27 పోస్టులు, ఎస్‌ఏ - 6 పోస్టులు, లాంగ్వేజ్ పండిత్ రెండు పోస్టులు రాగా, డోంగ్లి మండలంలో ఏడు ఎస్జీజీ ఒకటి లాంగ్వేజ్ పండిత్, రెండు ఎస్‌ఏ, భర్తీ చేశారు. ఉమ్మడి మద్నూర్ మండలంలో 45 మంది ఉపాధ్యాయులు బుధవారం పోస్టింగ్ తీసుకున్నారు. వారికి ఆయా గ్రామాలలో ప్రజలు అభినందించారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

బీర్కూర్, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): బీర్కూర్ మండల కేంద్రంలో బుధవారం రాత్రి గుర్తు తెలియని వాహనం ఢీకొన్న సంఘటనలో ఓ వ్యక్తి మృతి చెందాడు. వివరాలు ఇలాఉన్నాయి. బీర్కూర్‌కు చెందిన తాటిచెట్ల రాములు (52) హమాలీ పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. వరి కోతలు కొనసాగుతున్న నేపథ్యంలో బుధవారం రాత్రి హమాలీ పని చేస్తున్నాడు. ఈ క్రమంలో రోడ్డు దాటుతుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొట్టింది. ఈ ఘటనలో రాములుకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే క్షతగాత్రుడిని బాన్సువాడ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో వైద్యులు నిజామాబాద్‌కు రిఫర్ చేశారు. అక్కడి వైద్యులు రాములకు వైద్యం చేసి హైదరాబాద్‌కు రిఫర్ చేశారు. రాములును హైదరాబాద్‌కు తరలిస్తుండగా మార్గమధ్యలో మృతిచెందాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ల పట్టివేత

పెద్ద కొడప్‌గల్, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): పెద్ద కొడప్‌గల్ మండలం గుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్లను పట్టుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై మహేందర్ తెలిపారు. మండలంలోని అంజనీ గ్రామ చౌరస్తా వద్ద ఉదయం బిచ్కుంద నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకుని కేసు నమోదు చేశామని తెలిపారు. మండలం గుండా ఎవరైనా అక్రమంగా ఇసుక తరలిస్తే తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు

పెద్ద కొడప్‌గల్, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): రామాయణ రచయిత వాల్మీకి జయంతి వేడుకలను జుక్కల్ మండలంతో పాటు పెద్ద కొడప్‌గల్ మండలంలో ఘనంగా నిర్వహించారు. జుక్కల్ మండలంలోని బస్వాపూర్ గ్రామంలో గ్రామస్తులు వాల్మీకి చిత్ర పటానికి పూలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గ్రామ మాజీ సర్పంచ్ సురేష్‌గొండ మాట్లాడుతూ వాల్మీకి చూపిన బాటలో నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు రాజుపటేల్, ఏక్‌నాథ్ మహరాజ్, మారుతి, సాయిలు, మనోహర్, బస్వంత్ పాల్గొన్నారు.

డబుల్ బెడ్‌రూం ఇళ్ల పరిశీలన

కామారెడ్డిటౌన్,అక్టోబరు 17(ఆంధ్రజ్యోతి): కామారెడ్డి పట్టణంలోని డబుల్ బెడ్‌రూం ఇళ్లలో నెలకొన్న సమస్యలను సత్వరమే పరిష్కరిస్తానని మున్సిపల్ చైర్‌పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని రామేశ్వర్‌పల్లిలో డబుల్‌బెడ్‌రూంల వద్ద నెలకొన్న డ్రైనేజీ, వీధి దీపాలు, నీటి సమస్యలను అక్కడి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. పట్టణంలో వార్డుల వారిగా మున్సిపాలిటి ఆధ్వర్యంలో జరుగుతున్న మాస్ క్లినింగ్ గురించి చైర్‌పర్సన్ వివరించారు. వీలైనంత తొందరలో కలెక్టర్ గారితో మాట్లాడి పట్టాలు కూడా ఇప్పిస్తానని తెలిపారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా దోమల నివారణకు చర్యలు చేపట్టాలని మున్సిపల్ అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ సుజాత, కామారెడ్డి పట్టణ కౌన్సిలర్‌లు,ఆర్‌ఐ ఫుల్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

కొడిచేరలో దేవతా విగ్రహాల పునః ప్రతిష్ఠాపన

మద్నూర్, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కొడిచేర గ్రామంలో శిథిలావస్థకు చేరున్న గడి చందవ్వ, పాపమ్మ దేవి విగ్రహాల పునః ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. గురువారం ఉదయం నుంచి వేద పండితుల ఆధ్వర్యంలో నలుగురు పుణ్య దంపతులు చేతుల మీదుగా వేద మంత్రాలు, యజ్ఞ హోమంతో గడి చందవ్వ, పాపమ్మ దేవి విగ్రహ ప్రతిష్ఠాపనచేశారు. ప్రత్యేకంగా కొడిచెర మహిళలు కలిసికట్టుగా గ్రామస్తుల సహకారంతో గడి చందవ్వ దేవి, ఆలయం శిథిలావస్థకు చేరుకోవడంతో ఆలయాన్ని పునర్నిర్మాణం చేపట్టారు. గురువారం ఉదయం నుంచి ఆలయం వద్ద యజ్ఞ కార్యకమాన్ని నిర్వహించారు. మహిళలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేద పండితుల ఆధ్వర్యంలో శిఖర ప్రతిష్ఠాపన కార్యక్ర మంలో పాల్గొన్నారు. అనంతరం వచ్చిన భక్తులకు మహా అన్నప్రసాద కార్యక్రమం ఏర్పాటు చేశారు.

బీర్కూర్‌లో బంద్ విజయవంతం

బీర్కూర్, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): హిందూ దేవాలయాలపై జరుగుతున్న దాడులకు నిరసనగా హిందూ సంఘాల నాయకులు గురు వారం బీర్కూర్ బంద్‌కు పిలుపునిచ్చారు. ఈ మేరకు బీర్కూర్‌లో దుకాణాలు, హోటళ్ళు అన్ని మూసి ఉంచారు. దీంతో బంద్ విజయవంతం అయింది. హిందూ దేవాలయాలపై దాడులు చేసి వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని హిందూ సంఘాలనాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

పరీక్షలంటేనే ఒత్తిడికి లోనుకావద్దు

- సెల్‌ఫోన్, మత్తుపదార్థాలకు బానిసలు కావద్దు
- జిల్లా మానసిక వైద్య నిపుణుడు రమణ



విద్యార్థులకు అవగాహన కలిపిస్తున్న జిల్లా మానసిక వైద్య నిపుణుడు రమణ

లింగంపేట, అక్టోబర్ 17 : విద్యార్థులు పరీక్షలంటే విద్యార్థులు ఒత్తిడికి లోనుకావద్దని జిల్లా మానసిక వైద్య నిపునుడు రమణ అన్నారు. ఆయన గురువారం లింగంపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ విద్యార్థులకు మానసిక ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇంటర్ దశలోని విద్యార్థులు మానసికంగా పూర్తిగా అభివృద్ధి చెంది ఉండరని ఆయన తెలిపారు. ఈ దశలోని విద్యార్థులు ఆకర్షణలకు లోనై తప్పుడు ఆలవాట్లకు బానిసలుగా మారుతారని మత్తు పదార్థాలు, సెల్‌ఫోన్‌లకు దూరంగా ఉండాలని ఆయన సూచించారు. విద్యార్థులు ఒక లక్ష్యాన్ని ఏర్పరుచుకుని చదువుకుంటే తప్పక విజయం సాధిస్తారని ఆయన తెలియజేశారు. విద్యార్థులకు ఏదైనా మానసికంగా ఒత్తిడి ఏర్పడినప్పుడు 14416 నంబర్‌కు ఫోన్ చేస్తే కౌన్సెలింగ్ నిర్వహిస్తామని వారికి ఆత్మవిశ్వాసం కలిగిస్తామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ నరేందర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు హిమబిందు, జిల్లా సోషల్ వర్కర్ వైద్యుడు రాహుల్, అధ్యాపకులు శివ, రాజయ్య, స్వామిగౌడ్, నాగు, అంజమ్మ, శ్రీలత, వాణి ఉన్నారు.

సినిమా గైడ్ కామారెడ్డి



కామారెడ్డి

శాంతి	- దేవర
దర్శన్	- మార్టిన్, మా నాన్న సూపర్ హీరో
ప్రియా 35	- విశ్వం
ప్రియా 70	- వికయన్

బాన్సువాడ

మహేశ్వరి	- దేవర
వెంకటేశ్వర	- మార్టిన్

చికెన్ ధరలు



రకం		లైవ్	విత్‌స్కిన్	స్కిన్‌లెస్
సుగుణ (కిలో)	:	140	180	200
వెన్‌కాబ్(కిలో)	:	130	160	190

